


Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 137 | శనివారం 25 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# లింగనిష్పత్తిలో కేరళ ఆదర్శం

- ఇతర రాష్ట్రాలు ఈ మార్గాన్ని అనుసరించాలి
- కొచ్చిలోని సెయింట్ థెరిసా శతాబ్ది ఉత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబర్ 24: దేశంలోనే కేరళ రాష్ట్రం అత్యంత ఆదర్శవంతమైన లింగ నిష్పత్తిని సాధించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. ఇతర రాష్ట్రాలు కూడా ఈ మార్గాన్ని అనుసరించాలని సూచించారు. దశాబ్దకాలంలో లింగ ఆధారిత బడ్జెట్ కేటాయింపులు నాలుగున్నర రెట్లు పెరిగాయని అన్నారు. 2011 నుంచి 2024 మధ్య మహిళల నేతృత్వంలో ఎంఎస్‌ఎంఈలు దాదాపు రెట్టింపయ్యాయని తెలిపారు. కొచ్చిలోని సెయింట్ థెరిసా కళాశాల శతాబ్ది ఉత్సవాలకు ముర్ము శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహిళలు తమ అభిరుచిని, సామర్థ్యాలను వ్యక్తికరించడానికి అనువైన మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. మహిళా నేతల నేతృత్వంలోని సమాజం మరింత సమర్థవంతంగా

- మిగతా 2లో..



# డెత్ జర్నీ

- 19మంది సజీవ దహనం.. బస్సు ఢీకొన్న బైకర్ మృతి
- కర్నూలు జిల్లాలో ప్రయివేట్ స్లీపర్ బస్సు దగ్ధం
- మృతుల్లో ఆరుగురు తెలంగాణ వాసులు

**చాలా బాధాకరం**

**- రాష్ట్రపతి ముర్ము**

బస్సు అగ్ని ప్రమాదంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమైన విషయం. మృతుల కుటుంబ సభ్యులకు నా సానుభూతిని వ్యక్తం చేస్తున్నా. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి.

**వారికి అండగా ఉంటాం**

**- ప్రధాని మోడీ**

బస్సు ప్రమాదంలో జరిగిన ప్రాణ నష్టం చాలా బాధాకరం. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నా. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి.

గాఢ నిద్రే శాశ్వత నిద్రగా మారింది. మంటలధాటికి మెలకువ వచ్చేసరికే ప్రాణాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. బెర్త్‌ల్లో పడుకున్న వారు పడుకున్నట్టే మాంసం ముద్దలు అయ్యారు. సీట్లలో కూర్చుని కునికిపాట్లు పడుతున్నవారు ఏం జరిగిందో తెలుసుకొనే లోపే మంటలు చుట్టుముట్టి ఆర్తనాదాలతో ప్రాణాలు వదిలారు. అక్కడి దృశ్యం హృదయవిదారకం. తల్లిని కౌగిలించుకొని పడుకున్న చిన్నారులు అలాగే మాంసం ముద్దలు అయ్యారు. పక్క బెర్త్‌పైనే ఉన్న భర్తను పిలిచే టైం కూడా మృత్యువు వారికి ఇవ్వలేదు. 19 మంది సజీవ దహనం అయ్యారు. వారిలో ఆరుగురు తెలంగాణకు చెందిన వారు. మరో ఆరుగురు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు. మిగిలిన ఏడుగురు వేర్వేరు రాష్ట్రాలకు చెందినవారు.

అదే బస్సులో ఉన్న మరో 22 మంది తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. కొందరు ఒంటికి అంటుకున్న మంటలతోనే బస్సులోంచి దూకేశారు. ఆర్తనాదాలు, హాహాకారాలతో ఆ ప్రాంతం భీతావహంగా మారింది. అదేరోడ్డుపై వెళ్తున్న కొందరు క్షతగాత్రుల్ని తమ వాహనాల్లో వెంటనే ఆస్పత్రులకు తీసుకెళ్లారు. మరికొందరు పోలీసులు, ఫైర్ సిబ్బందికి ఫోన్ చేశారు. వారొచ్చేసరికే నష్టం జరిగిపోయింది. మృత్యువు నుంచి తృటిలో బయటపడిన ప్రయాణీకులు షాక్ నుంచి బయటపడలేదు. కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు వెళ్తున్న కావేరీ ట్రావెల్స్ బస్సులో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఈ హఠాత్పరిణామానికి రెండు తెలుగురాష్ట్రాలు ఉలిక్కిపడ్డాయి.

- మిగతా 2లో..

కర్నూలు-సూర్య వాస్తవం, అక్టోబర్ 24: హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్‌కు చెందిన ప్రయివేటు ఏసీ స్లీపర్ బస్సు శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో 19 మంది సజీవ దహనమయ్యారు. మిగిలిన వారు అతికష్టం మీద బస్సు అద్దాలను పగలకొట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు. కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్న టేకూరు దాటిన తర్వాత జరిగిన ఈ ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఓ బైక్‌ను బస్సు ఓవర్‌టేక్ చేయబోయి ఢకొనడంతోనే ఈ ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు. ఆ సమయంలో బైక్ బస్సుకిందకు దూసుకుపోయి ఇరుక్కుపోగా, దాని నుండి చెలరేగిన మంటలు బస్సుకు అంటుకున్నాయి. ఇంత జరిగినా బస్సు ఆగకపోవడం, విపరీతమైన వేగంతో ముందుకు దూసుకుపోవడంతో మంటలు క్షణాల్లోనే బస్సును దగ్ధం చేశాయి.



# మహా గట్‌బంధన్ సవాల్

హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబర్ 24: బీహార్ శాసనసభ ఎన్నికలను ఎదుర్కొంటున్న ఇండియా బ్లాక్ (మహా గట్‌బంధన్) తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్‌ను ఏకాభిప్రాయంతో ప్రకటించి అధికార జెడియు నేతృత్వంలోని ఎన్‌డిఎకి తిరుగులేని సవాల్ విసిరింది. అంతేకాదు, ఎన్నికలకు ముందుగానే తమ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాశ్ శీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి) అధ్యక్షుడైన ముఖేష్ సహాని పేరును సైతం ప్రకటించి ఎన్నికల సమరానికి సై అంది. ఇండియా బ్లాక్ తీసుకున్న ఈ నిర్ణయంతో ఇంతకాలం ప్రతిపక్ష ఇండియా బ్లాక్‌లో ఐక్యత లేదంటూ బిజెపి, జెడియు దళం లంకించుకున్న ప్రచారాన్ని తిప్పికొట్టినట్లయింది. మహా గట్‌బంధన్ ఇచ్చిన షాక్‌తో ఎన్‌డిఎ పరిస్థితి గుక్కతిప్పుకోలేకుండా ఉంది. తమ భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో ఎలాంటి ఇబ్బందులూ లేవని డాంబికాలు పలుకుతున్న ఎన్‌డిఎ తమ సిఎం అభ్యర్థి ఎవరో ఎన్నికల అనంతరమే ప్రకటిస్తామని బిజెపి, అమిత్‌షా దాటవేస్తూ వచ్చారు. జెడియు చీఫ్, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఎ ఎన్నికలకు వెళుతోందని అంటూనే, ఈ సారి నితీష్ సిఎం అవుతారన్న గ్యారంటీ లేదని చెప్పకనే చెప్పారు. దీన్నిబట్టి నితీష్ మెడపై బిజెపి కత్తి వేలాడతీసిందని అర్థమవుతుంది. బీహార్‌లో గత దశాబ్దంన్నరలో నితీష్ వేసిన వేషాలు అన్నీ ఇన్నీ కావు. పదవే లక్ష్యంగా కూటములు ఫిరాయించిన చరిత్ర ఆయన స్వంతం. ఆయన విధానాన్ని బిజెపి అందివచ్చిన ప్రతిసారీ వల వేసి ఉపయోగించుకుంది. 2020 అక్టోబర్-నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత బిజెపి పంచన చేరి నితీష్ సిఎం అయ్యారు.

- మిగతా 2లో..

# 16 బృందాలతో దర్యాప్తు



**కర్నూలు-సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** బస్సు ప్రమాదంపై దర్యాప్తు, మృతదేహాలను గుర్తించేందుకు ఫోరెన్సిక్‌కి సంబంధించి 16 బృందాలను ఏర్పాటు చేసినట్లు హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. కర్నూలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. హోం మంత్రి మాట్లాడుతూ డిఎన్ఎ పరీక్షలు చేసేందుకు పది బృందాలు, ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు నాలుగు బృందాలు, కెమికల్ అనాలసిస్ కోసం రెండు బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

- మిగతా 2లో..

# యుఎఇ, ఎపిల మధ్య సరికొత్త వాణిజ్య బంధం

- రాష్ట్రంలో అవకాశాలు పరిశీలించాలని సిఎం ఆహ్వానం
- చివరి రోజు పర్యటనలో పలు సంస్థల ప్రతినిధులతో భేటీ



**అమరావతి -సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బృందం యుఎఇ పర్యటనలో భాగంగా చివరి రోజు ఆ దేశ మంత్రులు, వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. తొలుత యుఎఇ ఆర్థిక వ్యవహారాలు, పర్యాటకశాఖ మంత్రి అబ్దుల్లా బిఎన్ తౌక్ అల్ మర్రీతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. యుఎఇ, ఆంధ్రప్రదేశ్ మధ్య వాణిజ్య బంధాన్ని పెంపొందించే అంశంపైనా, రవాణా, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడుల గురించి ఇరువురు నేతలు చర్చించారు. భారత్, యుఎఇ దేశాలు నాలెడ్జ్ ఎకనామీపై ప్రస్తుతం దృష్టి పెట్టినట్లుగానే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పాలన, పౌర సేవలను మరింత మెరుగ్గా అందించే అంశంపై రాష్ట్రానికి సహకారం అందించాలని సిఎం కోరారు. సాంకేతికంగా పౌరసేవలు, పాలనా అంశాల్లోని అత్యుత్తమ విధానాలను ఆర్‌టిజిఎస్‌తో ఇచ్చిపుచ్చుకునే అంశంపై ఇరువురు నేతలు అవగాహనకు వచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ -దుబారు సిలికాన్ ఒయాసియా మధ్య కొత్త భాగస్వామ్యాలను ఏర్పాటు చేసే అంశంపై రెండు ప్రభుత్వాలు ఒక అంగీకారానికి వచ్చాయి. ముఖ్యంగా ఆహార భద్రతకు సంబంధించి రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు యుఎఇ ఆర్థిక వ్యవహారాల మంత్రి ఆసక్తి కనబరిచారు. విదేశీ వాణిజ్య శాఖ మంత్రి థానీ బిన్ అహ్మద్ జియౌదితోనూ ముఖ్యమంత్రి బృందం సమావేశమైంది.

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## పారిశ్రామికవేత్తల కోసమే

# కార్మిక చట్టాల సంస్కరణలు

- ఆస్ట్రేలియా పర్యటనలో మంత్రి లోకేష్



**అమరావతి -సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** రాష్ట్రంలో పారిశ్రామికవేత్తల కోరిక మేరకే తాము కార్మిక చట్టాల్లో సంస్కరణలు తీసుకొచ్చామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా మెల్‌బోర్న్‌లోని ఆస్ట్రేలియా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో నిర్వహించిన సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ రోడ్‌షోలో లోకేష్ శుక్రవారం మాట్లాడారు.

- మిగతా 2లో..

# లింగనిష్పత్తిలో కేరళ ఆదర్శం

(మొదటిపేజీ తరువాయి)

పనిచేస్తూనే, మరింత మానవీయంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. మహిళలు స్పష్టతతో, ధైర్యంతో శ్రేష్టమైన జీవితాన్ని ఎంచుకోవాలని అన్నారు. ఆధ్యాత్మిక విలువలకు దృఢ నిబద్ధతతో మహిళా విద్యను ప్రోత్సహిస్తున్న కళాశాల సామాజిక పరివర్తన , జాతీయ నిర్మాణానికి గొప్ప కృషి చేసిందని అన్నారు. ఈ సంస్థను నిర్మించిన, శతాబ్దాల పాటు నిరంతర విజయాలు సాధించేందుకు నేతృత్వం వహించిన విశిష్ట వ్యక్తుల దార్శనికత, వారసత్వం ప్రశంసనీయమని కొనియాడారు. కేరళకు చెందిన పలువురు మహిళలు దేశానికి నాయకత్వం వహించారని అన్నారు. 15మంది అసాధారణ మహిళా సభ్యులు భారత రాజ్యాంగ నిర్మాణంలో గొప్ప దృక్పథాలను జోడించారని తెలిపారు. ఆ 15మందిలో ముగ్గురు కేరళకు చెందిన వారేనని అన్నారు. అమ్ము స్వామినాథన్, అన్నీ మస్కరీన్, దాక్షాయణి వేలాయుదన్ ప్రాథమిక హక్కులు, సామాజిక న్యాయం , లింగ సమానత్వంతో పాటు అనేక ఇతర ముఖ్య అంశాలపై చర్చలను ప్రభావితం చేశారని చెప్పారు. కేరళ మహిళలు సమర్థతకు గొప్ప ఉదాహరణగా నిలిచారని అన్నారు. భారతదేశంలో హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళా జస్టిస్ అన్నాచాండీ. 1956లో ఆమె కేరళ హైకోర్టు జడ్జీగా నియమితులయ్యారని తెలిపారు. 1989లో భారత సుప్రీంకోర్టు తొలి మహిళా జడ్జీగా జస్టిస్ ఎం.ఫాతిమా బీవి చరిత్ర సృష్టించారని అన్నారు. అంతకుముందు కళాశాల శతాబ్ది ఉత్సవాల లోగోను రాష్ట్రపతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేరళ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్, కేంద్ర మంత్రి సురేష్ గోపి సహా మంత్రులు పి.రాజీవ్, వి.ఎన్.వాసవన్, ఎంపీ హిబిఈడెన్, ఎమ్మెల్యే టి.జె.వినోద్, కాలేజీ ప్రిన్సిపల్ అనుజోసెఫ్‌లు పాల్గొన్నారు.

# మహా గట్‌బంధన్ సవాల్

(మొదటిపేజీ తరువాయి)

ఆ పార్టీ తనను ఇబ్బంది పెడుతోందని పదవికి రాజీనామా చేసి మహా గట్‌బంధన్ వైపు వచ్చి తిరిగి సిఎం అయ్యారు. రెండేళ్లన్నా గడవక ముందే, సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముంగిట 2024 జనవరిలో ఎన్‌డిఎ తీర్థం పుచ్చుకొని పదవి కాపాడుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి కావాల్సిన సీట్లు తగ్గగా తన సీట్లతో భుజం కాసి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ పార్టీకి బిజెపి కంటే తక్కువ సీట్లొచ్చినా ఆయన్నే సిఎం కుర్చీలో కూర్చోబెట్టామంటున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో తన గొంతును సవరిస్తోంది. మొత్తం 243 సీట్లలో బిజెపి, జెడియు చెరో 101 పోటీ చేసి, తతిమ్మా స్థానాలను తమ పార్టనర్లకు కేటాయించాయి. కూటమి విస్తృత ప్రయోజనాల కోసం తాము గతంలో పోటీ చేసిన సీట్ల కంటే ఇరువురం దిగొచ్చి తగ్గించుకున్నామని బిజెపి చెబుతున్నదాంట్లో నిజం కనిపించదు. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ జెడియును మింగేసి ఆ స్థానాన్ని బిజెపి ఆక్రమిస్తోందని కొన్నేళ్ల బీహార్ రాజకీయ పరిణామాలను బట్టి తెలుస్తుంది. బిజెపి ఈ నైజం పలు రాష్ట్రాల్లో ఇప్పటికే రుజువైంది. అందుకు తార్కాణం మహారాష్ట్రనే. సిఎం ఏక్‌నాథ్ షిండే (శివసేన గ్రూపు) నేతృత్వంలో ఎన్‌డిఎ అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ%ా%బిజెపికి ఎక్కువ సీట్లు రావడంతో సిఎం పదవిని బిజెపి తీసుకొని కూటమి పొత్తు ధర్మానికి నీళ్లొదిలింది. అటువంటిదే బీహార్‌లో నితీష్ విషయంలో బిజెపి చేయదని గ్యారంటీ లేదు.

బీహార్‌లో గెలిచేందుకు బిజెపి తొక్కని అడ్డదార్లు లేవు. ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేసి ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్‌ఐఆర్)ను ప్రయోగించింది. ఇ.సి కి ఎంతమాత్రం సంబంధం లేని పౌరసత్వ నిర్ధారణ అంశాన్ని చేర్చేలా పావులు కదిపింది. దీనిపై ప్రతిపక్షాలు సుప్రీం కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ఏకంగా 65 లక్షల ఓట్లు తొలగించారు. దీనిపై విచారణకు సుప్రీం కోర్టు ఆదేశించినా ఇంకా పూర్తి స్థాయిలో విచారణ లేదు. ఓట్ల చోరీపై మహా గట్‌బంధన్ పెద్ద ఆందోళనే చేసింది. రెండు దశల ఎన్నికల్లో అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణకు గురువారంతో తుది గడువు ముగిసింది. మహా గట్‌బంధన్‌కు సంబంధించి 11 సీట్లలో స్నేహపూర్వక పోటీలు కొనసాగుతున్నాయి. నితీష్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని ఇప్పటికే ముందస్తు సర్వేలు చెప్తున్నాయి. రాజ్యాంగ విధ్వంసానికి, నిరంకుశత్వాన్ని పాదుకొల్పుతున్న బిజెపిని నిలువరించడం అత్యవసరం. బీహార్‌లో బిజెపి, దాని మిత్రులను ఓడిస్తేనే కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వ మతతత్వ-కార్పొరేట్ విధానాలకు కొంత మేరకైనా బ్రేకులు పడతాయి. ఆ లక్ష్య సాధన కోసం తమలోని చిన్న చిన్న ఇబ్బందులను పరిష్కరించుకొని మహా గట్‌బంధన్ పని చేయాలని రాజ్యాంగ ప్రేమికులు, ప్రజాస్వామ్యవాదులు కోరుకుంటున్నారు.

## పారిశ్రామికవేత్తల కోసమే కార్మిక చట్టాల సంస్కరణలు

(మొదటిపేజీ తరువాయి)

దేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కలిసి రాష్ట్ర, కేంద్ర స్థాయిలో చేయాల్సిన విధానపరమైన మార్పులు గుర్తించి, వాటిని అమలు చేసే పనిలో ఉన్నామని తెలిపారు. ఇందుకు ఉదాహరణ కార్మిక చట్టాల్లో సంస్కరణలు అని తెలిపారు. 9 సంస్కరణల్లో మార్పులు చేయాలని సూచిస్తే తాము 8 సంస్కరణలను 15 రోజుల్లోనే పూర్తి చేశామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి గ్లోబల్ ఎకనమిక్ పవర్ హౌస్‌గా మార్చడమే తమ లక్ష్యమని ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ కమిషన్(ఆస్ట్రేడ్) ఎగ్జిక్యూటివ్‌లతో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో చెప్పారు. అన్ని రంగాల్లో రాష్ట్రంలో విశేష పెట్టుబడి అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రణాళికబద్ధంగా, వేగవంతంగా ముందుకు సాగుతోందన్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించబోతున్న పార్టనర్‌షిప్ సమ్మిట్-2025కు ఆస్ట్రేలియన్ పారిశ్రామికవేత్తలు హాజరై రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా రాష్ట్రంలో లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఎపి (లీప్) కార్యక్రమాన్ని ఈ ఏడాది నుంచి అమలు చేస్తున్నామని ఆస్ట్రేడ్ నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ రౌండ్‌టేబుల్‌లో చెప్పారు. రాష్ట్ర, విక్టోరియాలలో క్రికెట్ క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంచేందుకు ఉమ్మడి శిక్షణ శిబిరాలు, స్నేహపూర్వక మ్యాచ్‌లు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో క్రికెట్ విక్టోరియా ఎగ్జిక్యూటివ్‌లను లోకేష్ కోరారు. భారత్‌లో క్రికెట్ అకాడమీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు విక్టోరియా ప్రతినిధులు తెలిపారు.

# 16బృందాలతో దర్యాప్తు

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాదానికి కారణమైన వారిపైనా తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదానికి కారణాలను అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ శాఖలతో కలిపి ఒక హైపవర్ కమిటీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హైవేలో బస్సులు ఎంతవేగంతో వెళ్లాలి అనే ఎస్ఒపి కూడా తయారు చేస్తామని చెప్పారు.

**ఆ బస్సులో ఫైర్ అలారం సిస్టం లేదు: రాంప్రసాద్ రెడ్డి**

రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదానికి గురైన బస్సులో ఫైర్ అలారం సిస్టం లేదన్నారు. హైవేల మీద ఈ విధంగా అగ్నికి సంబంధించి ఇది 3వ ఘటనని తెలిపారు. ఈ అంశంపై తెలంగాణ, కర్ణాటక రవాణా శాఖ మంత్రులతో నూతన గైడ్‌లైన్స్ కోసం చర్చించామని చెప్పారు. కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖతో కూడా మాట్లాడి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. బస్సులో వివిధ రకాల రాష్ట్రాలకు సంబంధించిన వారు ప్రయాణం చేస్తున్నారని, ఎపికి చెందిన మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ.2 లక్షలను సిఎం ప్రకటించారన్నారు.

# డెత్ జర్నీ

(మొదటిపేజీ తరువాయి)

వెనుకవైపు ఎమర్జన్సీడోర్‌లు తెరుచుకోకపోవడం, పగలకొట్టడానికి వీలేలేనంత గట్టిగా బస్సు అద్దాలు ఉండటం, పగలకొట్టడానికి అవసరమైన పరికరాలు అందుబాటులో లేకోవడంతో పాటు, ముందువైపు తలుపు కూడా తెరుచుకోకపోవడంతో మృతుల సంఖ్య భారీగా పెరిగింది. అతికష్టం మీద అద్దాలు పగలకొట్టుకుని కొందరు బయటకు దూకేశారు. బస్సులో నుంచి బయటకు రాలేని 19 మంది బస్సులోనే సజీవ దహనమయ్యారు. మృతదేహాలు మాంసపు ముద్దలుగా మారి గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. బైక్‌పై కర్నూలు నుంచి డోన్ వైపు వెళ్తున్న కర్నూలు ప్రజానగర్‌కు చెందిన శివశంకర్ (21) ఎగిరి రోడ్డు పక్కన పడి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ బైక్ బస్సు కింద ఇరుక్కుపోగా బస్సు 300 మీటర్లు రోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌లో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే బస్సు దాదాపుగా కాలి బూడిదైంది. క్షతగాత్రుల్లో 12 మందిని కర్నూలు జీజీహెచ్‌కు తరలించారు.

**బస్సులో ఎందరు..?**

ప్రమాద సమయంలో బస్సులో 39 మంది పెద్దలతో పాటు నలుగురు చిన్నారులు ఉన్నారు. వారిలో 23 మంది పెద్దలు, ఇద్దరు చిన్నారులు సురక్షితంగా బయటపడ్డారు. మరణించిన వారిలో 17 మంది పెద్దలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. బస్సులో కాలిబూడిదైన వారిలో ఏపీకి చెందిన ఆరుగురు, తెలంగాణకు చెందిన ఆరుగురు, కర్ణాటకకు చెందిన ఇద్దరు, తమిళనాడుకు చెందిన ఇద్దరు, బీహార్, ఒడిశాకు చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. మృతుల్లో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు, ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఉన్నారు. మృతదేహాలు కాలి గుర్తుపట్టలేని స్థితిలో ఉండడంతో డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. ప్రమాద స్థలాన్ని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్, హోం మంత్రి వంగలపూడి అనిత్స, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్య చికిత్స పొందుతున్న బాధితులను మంత్రులు పరామర్శించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రులు వైద్యులను ఆదేశించారు. ఈ ఘటనపై ఉలిందకొండ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఒక డ్రైవర్ శివ నారాయణను అరెస్టు చేశారు. మరో డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్య పరారీలో ఉన్నారు.

**మృతుల్లో తల్లీకూతుళ్లు**

బస్సు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా శివాయిపల్లికి చెందిన తల్లి కూతురు సంధ్యారాణి (43), చందన (23) అక్కడికక్కడే మరణించారు. శివాయిపల్లికి చెందిన అనంద్‌గౌడ్ మస్కట్‌లో ఉద్యోగరీత్యా స్థిరపడ్డాడు. భార్య సుధారాణితో కలిసి అప్పుడప్పుడు ఇండియాకు వచ్చిపోతుంటారు. కూతురు చందన బెంగళూరులో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో జాబ్ చేస్తోంది. కొడుకు వల్లభగౌడ్ అలహాబాద్‌లో చదువుతున్నాడు. దీపావళి పండుగకు కుటుంబంతో కలిసి శివాయిపల్లికి వచ్చారు. రెండు రోజుల క్రితమే వల్లభగౌడ్, ఆనంద్‌గౌడ్ తిరుగు ప్రయాణమయ్యారు. కూతురును బెంగళూరులో విడిచి పెట్టి తల్లి సంధ్యారాణి దుబ్బాయి వెళ్లాలనుకుంది. గురువారం కావేరి ట్రావెల్ బస్సు అగ్ని ప్రమాదంలో వీరు కాలి బూడిదయ్యారు.

**మిగతా మృతులు వీరే..**

నల్గొండ జిల్లా గుండాల మండలం వస్తాకొండూరు గ్రామానికి చెందిన మహేశ్వరం శ్రీనివాసరెడ్డి కుమార్తె అనూషరెడ్డి (22) బెంగళూరులోని ప్రయివేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. దీపావళికి ఇంటికి వచ్చి బెంగళూరుకి తిరుగు ప్రయాణమైంది. ఖైరతాబాద్‌లో వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కింది. ఈ ప్రమాదంలో మృతి చెందింది. హైదరాబాద్‌కు చెందిన గిరిరావు (48), తెలంగాణకు చెందిన మేఘనాథ్(25)తో పాటు మృతుల్లో కోనసీమ జిల్లా కొవ్వూరుకు చెందిన శ్రీనివాసరెడ్డి, బాపట్లకు చెందిన జి ధాత్రి, అర్ఘా బందోపాధ్యాయ (23), కర్నాటకకు చెందిన ఫిలోమెన్ బేబీ (64), కిషోర్ కుమార్ (41), తమిళనాడుకు చెందిన ప్రశాంత్ (32), యువన్ శంకర్ రాజ్ (22), బీహార్‌కు చెందిన (18), ఒడిశాకు చెందిన దీపక్ కుమార్ (24) ఉన్నారు.

**బస్సు ప్రమాదంపై సీఎం దిగ్భ్రాంతి**

కర్నూల్ జిల్లా బస్సు ప్రమాదంపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డితో శు క్రవారం కాన్ఫరెన్స్ నిర్వహించారు. తక్షణమే ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వెంటనే హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందించేందుకు జెన్‌కో సీఎండీ హరీష్‌ను వెంటనే ప్రమాదం జరిగిన చోటుకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. గద్వాల కలెక్టర్, ఎస్పీ అక్కడే అందుబాటులో ఉండాలనీ, బాధిత కుటుంబాలకు అండదండగా ఉండాలని సూచించారు. మరణించిన వారి గుర్తింపుతో పాటు క్షతగాత్రులకు అవసరమైన వైద్యసాయం అందించే చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు.

# యుఎఇ, ఎపిల మధ్య సరికొత్త వాణిజ్య బంధం

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఇరు పక్షాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సహకారం అంశాలపై చర్చ జరిగింది. థానీ బిన్ అహ్మద్ భారతదేశం %-% యుఏఇల మధ్య ఉన్న దీర్ఘకాలిక స్నేహ బంధాన్ని ప్రస్తావిస్తూ, రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, పెట్రో కెమికల్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో భాగస్వామ్యంతో పాటు, ముఖ్యంగా అమరావతిలో పెట్టుబడులు పెట్టే అంశంపై థానీ ఆసక్తి చూపించారు. ఎపిలో పెట్టుబడి అవకాశాలను పరిశీలించేందుకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. త్వరలోనే రాష్ట్రాన్ని సందర్శించనున్నట్లు చెప్పారు.

**పెట్టుబడులకు ఆహ్వానం**

దుబాయి వర్చువల్ అసెట్ రెగ్యులేటరీ అథారిటీ (విఏఆర్ఏ) మేనేజింగ్ డైరెక్టర్ దీపా రాజా కార్బన్‌తో సిఎం చంద్రబాబు సమావేశమై చర్చలు జరిపారు. డిజిటల్ ఎకానమీ, ఫిన్ టెక్, బ్లాక్ చైన్, వర్చువల్ అసెట్ రెగ్యులేషన్, క్రిప్టో డిజిటల్ ట్రాన్సాక్షన్ సెక్యూరిటీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ - దుబాయి మధ్య భాగస్వామ్య అవకాశాలను సిఎం విశ్లేషించారు. ఎపి ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్‌లో ముందంజలో ఉందని, ఫిన్‌టెక్, వ్యాలీ, విశాఖపట్నం, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ వంటి ప్రాజెక్టులు డిజిటల్ ఇన్నోవేషన్‌కు కేంద్రాలుగా ఎదుగుతున్నాయని వివరించారు. వర్చువల్ అసెట్ రెగ్యులేటరీ ఫ్రేమ్ వర్క్, డిజిటల్ కరెన్సీ సేఫ్టీ నార్మ్స్, బ్లాక్ చైన్ ఆధారిత ప్రభుత్వ సేవల అమలు కోసం సంయుక్తంగా పని చేయాలని సిఎం ప్రతిపాదించారు. దీనికి రాజా సుముఖత వ్యక్తం చేశారు. అదే విధంగా క్రౌన్ ఎల్ఎన్‌జి సిఇఒ స్వపన్ కటారియాతో, ట్రైస్టార్ గ్రూప్ సిఇఒ యూజిన్ మెయిన్, ఆస్టర్ గ్రూప్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆజాద్ మూపెన్‌లతో ఈ సందర్భంగా సిఎం భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం పిపిపి పద్ధతిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, మెడికల్ కళాశాలలు, వైద్య సాంకేతికత ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు.

# సర్వీస్ ఇనామ్ భూములపై అధ్యయనానికి కమిటీ

**- భూ కేటాయింపులపై సమగ్ర విధానం - జూన్ నాటికి టిడ్కో ఇళ్లు : మంత్రులు**

**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** సర్వీస్ ఇనామ్ భూముల సమస్యలపై అధ్యయనానికి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు, రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, పి.నారాయణ, కొలుసు పార్థసారధి తెలిపారు. సచివాలయంలో శుక్రవారం రెవెన్యూ వ్యవస్త లో సంస్కరణలపై అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ భేటీ జరిగింది. ఈ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన వారుదేవాదాయశాఖ అధికారులు, తహశీల్దార్లతో కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ కమిటీ సమగ్ర అధ్యయనం చేసి 45 రోజుల్లో నివేదిక ఇస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. పరిశ్రమలు, ఇతర అవసరాలకు భూముల కేటాయింపుపై ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే



ఈ విధానంపై చర్చించి త్వరలోనే విధానాన్ని ప్రకటిస్తామన్నారు. ఫ్రీహోల్డ్ భూముల సమస్యపై కూడా చర్చించామని, ఆ భూముల విధానాన్ని మరింత సరళతరం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చించినట్లు ఆయన తెలిపారు. వక్ఫ్ భూములపై కూడా సమగ్రంగా చర్చించినట్లు మంత్రి వెల్లడించారుమునిసిపల్ శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ 2.60లక్షల ఇళ్లను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలని సిఎం ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసుపార్థసారధి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలనినిర్ణయించినట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ రెండు, మూడు సెంట్లు స్థలాలు ఎలా ఇవ్వాలో ఈ సమావేశంలో చర్చించినట్లు ఆయన తెలిపారు. కొన్ని లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాలు జరగనిచోట లబ్ధిదారులను ఒప్పించి వారికి రెండు,మూడు సెంట్ల స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం సెంటున్నర స్థలాలను నివాస యోగ్యం కాని ,నిర్మాణాలకు అనువుగా లేనిప్రాంతాల్లో ఇచ్చి ప్రజలకు గుదిబండగా మార్చిందన్నారు.

# పంప్డ్ స్టోరేజీతో సాగునీటికి ఎసరు..!

**విజయనగరం-సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం దుగ్గేరు వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేస్తామంటున్న పంప్డ్ స్టోరీ వల్ల సాగునీటి ఇబ్బందులు తలెత్తనున్నాయి. ఇప్పటికే చివరి ఆయుకట్టుకు సాగునీరు అందడం లేదు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు మరింతగా సాగునీటి ఎద్దడి ఎదురవ్వనుంది. హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం అవసరమైన నీటిని తోటపల్లి, వెంగళరాయసాగర్ ద్వారా పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం దుగ్గేరుకు మళ్లించి, అక్కడ స్టోరేజీ ఏర్పాటు చేసేందుకు ఇటీవల రాష్ట్ర మంత్రి వర్గం తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. 64 వేల ఎకరాల పాత ఆయుకట్టును స్థిరీకరిస్తూనే కుడికాలువ ద్వారా అదనంగా 1,46,221 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో తోటపల్లి ప్రాజెక్టును 20ఏళ్ల క్రితం నిర్మించారు. ఇందులో ఈ ఏడాది 80 వేల ఎకరాలకు మించి సాగునీరు అందలేదు. కుడి ప్రధాన కాలువల మెయింటినెన్స్ గాలికి వదిలేయడం, పిల్లకాలువలు పూర్తిచేయకపోవడం ఇందుకు కారణం.



మరోవైపు వెంగళరాయసాగర్ నీరు చివరి ఆయుకట్టు వరకు వెళ్లడం లేదు. దీంతో, ఇప్పటికే దశాబ్దాలు తరబడి సాగునీటి కోసం ఎదురు చూస్తున్న రైతులు తీవ్ర నిరాశతో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆటంకాలను అధిగమించి, లక్ష్యానికి అనుగుణంగా సాగునీరు అందించాల్సిన ప్రభుత్వం జల విద్యుత్ కోసం ఈ రెండు జలాశయాల నుంచి 24 ఎంజిఎంల నీటిని మళ్లించేందుకు నిర్ణయం చేసింది. 24 ఎంజిఎం అంటే దాదాపు టిఎంసితో సమానం. తోటపల్లి ప్రాజెక్టు నివేదిక ప్రకారం%ా% ఒకటి టిఎంసి నీరు దాదాపు పదివేల ఎకరాలకు సరిపోతోంది. దీన్నిబట్టి పంప్డ్ స్టోరేజీ కోసం నీటిని మళ్లిస్తే అందుతున్న సాగునీటిలో మరో పదివేల ఎకరాలకు నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికే శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గంలో 40 వేల ఎకరాలు, విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం పరిధిలోని 14 వేల ఎకరాలు, చీపురుపల్లి నియోజకవర్గంలో 25 వేల ఎకరాలు, గజపతినగరం నియోజకవర్గం పరిధిలోని 15 వేల ఎకరాలకు సాగునీరు అందడం లేదు. తాజాగా ప్రభుత్వం నిర్ణయం అమల్లోకి వస్తే అటు పార్వతీపురం, ఇటు బబ్బిలి నియోజకవర్గాల్లోనూ సాగునీటి ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంటుంది. 10 వేల ఎకరాల పరిధిలో సుమారు ఐదువేల రైతు కుటుంబాలు, మరో ఐదువేల వ్యవసాయ కార్మిక కుంటుంబాలపైన ప్రభావం పడనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టును సిపిఎం వ్యతిరేకిస్తోంది. రైతుల నుంచి ఆందోళన వ్యక్తమౌతోంది.

## సంపాదకీయం

# వెల్‌కం బ్యాక్ ఇండియా.. మోదీ కొత్త వ్యూహం!

అమెరికా ఫస్ట్.. గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదాలతో అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన ట్రంప్.. తన 2.0 పాలనలో హామీల అమలుకు ప్రపంచ దేశాలతోపాటు ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం అమెరికా వెళ్లినవారిని ఇబ్బందులు పెడుతున్నారు. మొదట అక్రమంగా వెళ్లినవారిని గుర్తించి పంపించారు. ఇప్పుడు హెచ్?1బీ వీసాపై ఉంటున్నవారిపై అధిక ఫీజుల భారం మోపుతున్నారు. కొత్త హెచ్?1బీ వీసాల జారీపై ఆంక్షలు విధించారు. అమెరికా కంపెనీలు ఉద్యోగాల్లో అమెరికన్లకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని హుకూం జారీ చేశారు. యూనివర్సిటీల నిధుల్లో కోత విధించారు. వీటి ప్రభావం ఎక్కువగా భారత్, చైనాపై పడుతోంది. భారతీయ విద్యార్థులు, ఐటీ నిపుణులు ఇబ్బంది పడుతున్నారు. ఉన్నత విద్యా వ్యవస్థపై ట్రంప్ పరిపాలన ఆంక్షలు విధించడం భారతీయ పరిశోధకులు, విద్యావేత్తలకు కొత్త అవకాశాలు తెలిపింది. ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం విదేశాల్లో స్థిరపడిన భారత మూలాల నిపుణులను దేశానికి తీసుకురావడానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తోంది. ఇది దేశీయ ఆవిష్కరణలను బలపరచడానికి ఒక వ్యూహాత్మక చర్యగా కనిపిస్తోంది. డొనాల్డ్ ట్రంప్ పరిపాలన 'కాంపాక్ట్ ఫర్ అకాడమిక్ ఎక్సెలెన్స్' అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇది యూనివర్సిటీలకు ఫెడరల్ నిధులను ఆధారాలుగా మారుస్తుంది. విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితులు, జాతి లేదా లింగ ఆధారిత చేరికలపై నిషేధాలు, ఫీజు ఆక్షేపణలు వంటి షరతులు విధించబడుతున్నాయి. హార్వర్డ్ వంటి ప్రముఖ సంస్థలకు బిలియన్ల డాలర్ల గ్రాంట్లు ఆపేశారు, ఇది విద్యా స్వాతంత్ర్యానికి ఆటంకం కలిగిస్తోందని విమర్శకులు అంటున్నారు. ఈ మార్పులు భారతీయ నిపుణులకు ఉద్యోగ అవకాశాలను తగ్గించాయి. దీంతో భారత్ వారిని తిరిగి తీసుకురావడానికి అనుకూల వాతావరణం ఏర్పడింది. ఈ కొత్త పథకం విదేశాల్లో విజయవంతమైన భారతీయ మూలాల 'స్టార్ ఫ్యాకల్టీ'ని లక్ష్యంగా చేసుకుంది. వారు దేశంలో నిర్దిష్ట కాలం పరిశోధన చేసి, ఐఐటీలు, డీఎస్‌టీ, డీబీటీ కింది ల్యాబ్‌లలో పూర్తి స్థిరపడేలా ప్రోత్సహిస్తుంది. ఈ ప్రణాళిక క్యాబినెట్ ఆమోదం పొందిన తర్వాత అమలు అవుతుంది. ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయం ఈ ప్రక్రియకు నాయకత్వం వహిస్తోంది. ఉన్నత విద్యా శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం, బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్ నిపుణులతో సమావేశాలు జరుగుతున్నాయి. ఐఐటీ డైరెక్టర్లు చర్చల్లో పాల్గొన్నారు. ప్రారంభంలో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్)లో 12?14 ముఖ్య రంగాలపై దృష్టి పెట్టనున్నారు. జాతీయ అభివృద్ధికి కీలకమైన ఈ రంగాలు ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ఎంపిక చేయబడ్డాయి. ఈ పథకం భారత్‌ను ప్రపంచ ప్రతిభా ఆకర్షణలో ముందు నిలుపుతుంది. విదేశాల్లో ఉన్న నిపుణులను తిరిగి తీసుకురావడం ద్వారా పరిశోధనా సామర్థ్యాన్ని పెంచి, సహకారాలను బలోపేతం చేస్తుంది. దీర్ఘకాలిక బంధాలు ఏర్పడటం ద్వారా దేశీయ విద్యా వ్యవస్థకు గ్లోబల్ మాన్యం పెరుగుతుంది. అటల్ ఇన్నోవేషన్ మిషన్ మాజీ డైరెక్టర్ చింతన్ వైష్ణవ్ ప్రకారం, 'భావోద్వేగ సాన్నిహిత్యం, సులభమైన అమలు' ద్వారా ప్రతిభలను ఆకర్షించవచ్చు. ప్రభుత్వం నుంచి లేదా విద్యా శాఖ నుంచి ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇది అనిశ్చితిని పెంచుతోంది. ట్రంప్ ప్రభుత్వం విదేశీ విద్యార్థులకు వీసా నిబంధనలను కఠినతరం చేస్తోంది. దీని ప్రకారం, విద్యార్థులు 4 సంవత్సరాలకు మించి అమెరికాలో ఉండటానికి వీలుండదు. ఈ ప్రతిపాదన భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపనుంది. భారత ప్రభుత్వం కెనడా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలతో కలిసి భారతీయ విద్యార్థులకు అనుకూలమైన విధానాలను రూపొందించడానికి ప్రయత్నిస్తోంది. అలాగే మోదీ జపాన్ పర్యటనలో ఇండియా యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కూడా జరిగింది. ఇది జపాన్ అభివృద్ధికి కూడా తోడ్పడనుంది. ఐదేళ్లలో 50 వేల మంది నైపుణ్యం కలిగిన అర్ధనైపుణ్య కార్మికులను భారతదేశం నుంచి జపాన్‌కు పంపాలని నిర్ణయించారు. దీని ద్వారా జపాన్ ఎదుర్కొంటున్న కార్మికుల కొరత సమస్యను పరిష్కరించడానికి భారత్ సహాయపడుతుంది. అలాగే ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్యను తగ్గించడానికి దేశీయ విద్యా సంస్థలలో నాణ్యత, పరిశోధనలను మెరుగుపరచడంపై ఇండియా దృష్టి సారించింది. వీసా విధానాలపై అమెరికా ప్రభుత్వంతో దౌత్య స్థాయిలో చర్చలు జరపడానికి ఇప్పటికీ భారత్ సిద్ధంగా ఉం భారత్‌లో ప్రొఫెసర్ వేతనాలు (సుమారు 38 వేల డాలర్లు) అమెరికా (1.3?2 లక్షల డాలర్లు)తో పోలిస్తే తక్కువగా ఉండటం, బ్యూరోక్రటిక్ అడ్డంకులు, పరిమిత నిధులు, దీర్ఘకాలిక కాంట్రాక్టుల లోపం వంటి సమస్యలు ఉన్నాయి. వీటిని అధిగమించకపోతే, పథకం పరిమిత ప్రభావానికి మాత్రమే పరిమితమవుతుంది. ఈ ప్రణాళిక భారత్‌లో విద్యా?పరిశోధనా రంగానికి ఒక కీలక మలుపు. కానీ అమలు బలోపేతంపై ఆధారపడి ఉంటుంది. గ్లోబల్ పోటీలో భారత్ ముందుండాలంటే, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# ఒక్కొక్కరూ దూరమవుతున్నారా

**ఒంగోలు-సూర్య వాస్తవం, అక్టోబరు 24:**
కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి వ్యవహారం వైసీపీలో హాట్ టాపిక్ గా మారింది. అసలు ఆయన పార్టీలో ఉన్నారా? లేదా? అన్న అనుమానం వైసీపీ నేతల్లో కలుగుతుంది. వైసీపీలో మాత్రం యాక్టివ్ గా లేరని మాత్రం ఖచ్చితంగా చెప్పాలి. ఒక రకంగా చూస్తే మానుగుంట మహీధర్ రెడ్డి రాజకీయాల నుంచి వైదొలగారా? లేక ఇతర పార్టీల వైపు చూస్తున్నారా? అన్న అనుమానం ఆ పార్టీ నేతలకు కూడా కలుగుతుంది. మానుగుంట మహీధర్ రెడ్డి కుటుంబానికి మంచి పట్టున్న నియోజకవర్గంలో వైసీపీ కార్యక్రమాలు సక్రమంగా జరగకపోవడం పై కూడా పార్టీ నాయకత్వానికి ఫిర్యాదులు అందినట్లు చెబుతున్నారు. అదే సమయంలో గత ఎన్నికల్లో మానుగుంట మహీధర్ రెడ్డికి టిక్కెట్ కూడా దక్కలేదు ప్రస్తుతం నెల్లూరు జిల్లా ఒకప్పుడు ప్రకాశం జిల్లాలో ఉన్న నియోజకవర్గం కందుకూరు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత 1983 నుంచి చూస్తే ఈ నియోకవర్గంలో టీడీపీ అంత సానుకూల పరిస్థితులు లేవు. 1983 నుంచి 2024 వరకు జరిగిన ఎనిమిది ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 1994, 1999, 2024 ఎన్నికల్లో మాత్రమే విజయం సాధించింది. కందుకూరు నియోజకవర్గం మానుగుంట ఫ్యామిలీకి కంచుకోటే అని చెప్పాలి. మానుగుంట ఫ్యామిలీకి చెందిన మానుగుంట మహీధర్ రెడ్డి, ఆయన తండ్రి ఆదినారాయణ రెడ్డి ఇక్కడ నుంచి చెరో మూడు సార్లు మొత్తంగా ఆరు సార్లు విజయం సాధించారు. మానుగుంట మహీధర్ రెడ్డి తండ్రి మానుగుంట ఆదినారాయణ రెడ్డి 1972లో ఇండీపెండెంట్‌గా విజయం సాధించారు. 1983, 1985లో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం ప్రభంజనం వీచినా కందుకూరులో మాత్రం ఆదినారాయణ రెడ్డి విజయం సాధించారు. గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో... అయితే గత ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ కందుకూరు టిక్కెట్ ను మానుగుంట మహీధర్ రెడ్డికి కాదని బుర్రా మధుసూదన్ యాదవ్ కు ఇచ్చారు. ఆయనను కనిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉండగా అక్కడి నుంచి మార్చి కందుకూరు టిక్కెట్ ఇచ్చారు. దీంతో అప్పటి నుంచి మానుగుంట మహీధర్ రెడ్డి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఎక్కువగా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పరిమితమవుతున్నారు. ఇటీవల తిరిగి జగన్ మానుగుంట మహీధర్ రెడ్డితో మాట్లాడేందుకు ప్రయత్నించినా సున్నితంగా తిరస్కరించారంటున్నారు. ఇటీవల జరిగిన కందుకూరు నియోజకవర్గంలో జరిగిన హత్య విషయంలోనూ మానుగుంట మహీధర్ రెడ్డి కనిపించకపోవడం కూడా ఈ ఊహాగానాలకు మరింత ప్రచారాన్ని పెంచింది. మొత్తం మీద ఒక కీలక నేత, పట్టున్న నేత మానుగుంట మహీధర్ రెడ్డి రాజకీయాల్లో ఉంటారా? లేదా? అన్న దానిపై స్పష్టత లేదు.

# గూగుల్ డేటా సెంటర్.. వంద అనుమానాలు

**విశాఖపట్టణం-సూర్య వాస్తవం, అక్టోబరు 24:**
గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ వైజాగ్‌లో ఎంటరవుతోంది. ఇంటర్నెట్ ప్రపంచాన్నే తన గుప్పిట్లో పెట్టుకున్న గూగుల్.. ప్రపంచంలోనే అతిపెద్ద ంఎ హబ్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తోంది. ఇంతవరకూ అమెరికా బయట గూగుల్ ఇంత భారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయలేదు. ఏకంగా లక్షా 30వేల కోట్ల పెట్టుబడి వస్తున్నట్లు ప్రకటించింది. ఇంత పెద్ద సంస్థ అంత పెద్ద పెట్టుబడిని పెడుతుంటే.. అది రాష్ట్రానికి గర్వకారణంగానే ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్టుపై సంబరం ఎంతుందో ఆందోళన కూడా అదే స్థాయిలో ఉంది. ఒక బిగ్ జెయింట్ వచ్చినప్పుడు.. ఎలాంటి ఎకోసిస్టమ్ వస్తుందన్న దానికి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఉదాహరణగా ఉంది. ఇప్పుడు అదే సిమిలారిటీ వైజాగ్‌లో కనిపిస్తోంది. కానీ మరి అలాంటి డవలప్‌మెంట్ ఇక్కడ వస్తుందా..? ప్రభుత్వం చెప్పే ఉద్యోగాలు రావు అని, పర్యావరణపరంగా సమస్యలు అని.. ఈ ప్రభుత్వం గూగుల్‌ను రప్పించడం కోసం ఉదారంగా చాలా తాయిలాలు ఇచ్చేసిందని.. ప్రచారం జరుగుతోంది. ఇంత జరుగుతున్నప్పుడు.. ప్రభుత్వం వైపు నుంచి దానిపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. గూగుల్ రాకపై అధికార ప్రకటన వచ్చింది, ఆ తర్వాత సంబంధిత మంత్రి లోకేష్ మీడియా సమావేశంలో చాలా విషయాలు చెప్పారు. అయినా కానీ కొన్ని ప్రశ్నలు అలాగే మిగిలిపోయాయి. దీనిపై ప్రభుత్వం నుంచి మాత్రం క్లారిటీ రావడం లేదు. లక్ష కోట్లకు పైగా పెట్టుబడి అంటే.. ఆ స్థాయిలో ఉద్యోగాలు ఉండాలి కదా.. ప్రభుత్వం ఏకంగా 1.8లక్షల ఉద్యోగాలు వస్తాయంటోంది. దీనిపైనే ఎక్కువ సందేహాలున్నాయి. మామూలుగా ఓ డేటా సెంటర్‌లో 200 కు మించి శాశ్వత ఉద్యోగాలు ఉండవని లెక్కలు చెబుతున్నాయి. పరోక్ష ఉద్యోగాలు ఓ 600 ఉంటాయి. అంటే మొత్తం 1000కి మించి వచ్చే అవకాశం లేదు. నిర్మాణ సమయంలో 20వేల మందికి తాత్కాలిక ఉద్యోగాలు ఉంటాయి. వైసీపీ ప్రభుత్వంలో అదానీ సెంటర్ 300 మెగావాట్లతో ఏర్పాటు చేస్తున్నప్పుడు.. 39వేల ఉద్యోగాలు వస్తాయని స్వయంగా అప్పటి సీఎం జగన్ చెప్పారు. ఇప్పుడు వస్తోంది.. దానికి 3రెట్లు ఉంది. అంటే లక్షా 20వేల ఉద్యోగాలు రావాలి... డేటా సెంటర్‌తో పాటు.. ఐటీ పార్క్, స్కిల్ యూనివర్సిటీ కూడా ఉంది అందుకే అన్ని ఉద్యోగాలు చెప్పామంటోంది. అప్పటి ఐటీ




మంత్రి గుడివాడ అమరనాథ్ ఉద్యోగాల గురించి ప్రశ్నిస్తున్నారు. కానీ అన్ని ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రభుత్వం నుంచి అధికారికంగా క్లారిటీ ఇవ్వడం లేదు. డేటా సెంటర్ కాకుండా ఇంకేమైనా వస్తాయా..?డేటా సెంటర్ కోసం తుర్లవాడలో 200 ఎకరాలు, ఆనందపురం ముడసర్లోవలో 100 ఎకరాలు, రాంబిల్లిలో 160 ఎకరాలు తీసుకున్నారు. ఈ మూడూ ఒకచోట లేవు. ఈ మూడు చోట్ల కలిపి క్లస్టర్ వస్తోందా.. లేదా వేరు వేరు ప్రాజెక్టులా.. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. పెద్ద ప్రాజెక్టు రావాలన్నా ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ జరగాలి.. ఈ ప్రాజెక్టు కోసం ఆ అసెస్‌మెంట్ జరిగిందా.. జరిగితే దాని ఇంపాక్ట్ ఏంటి.. అన్నది ఎక్కడా పబ్లిక్ డాక్యుమెంట్ లేదు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణంపై పడే ప్రభావం ఏంటన్నదానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదు. పర్యావరణ ప్రభావ అంచనా కోసం పబ్లిక్ హియరింగ్ జరపాలి. బహుశా దానిని ముందు ముందు నిర్వహిస్తారా లేక అన్ని అనుమతులు ఇచ్చేశారా... దీని గురించి చెప్పడం లేదు. ప్రాజెక్టుకు సంబంధించిన ఏ నివేదికలు బయట పెట్టడం లేదు కాబట్టి భూ కేటాయింపులు రద్దు చేయాలని హ్యూమన్ రైట్స్ ఫోరమ్ డిమాండ్ చేస్తోంది. గూగుల్ లాంటి భారీ ప్రాజెక్టును ఆకర్షించడానికి ఇన్సెంటివ్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో ఏం తప్పు లేదు. చాలా సందర్భాల్లో సంప్రదింపుల ద్వారా ఇది జరుగుతుంది. ఒక్కో సందర్భంలో ఇలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టును తీసుకురావడానికి.. ఇతర రాష్ట్రాలతో పోటీని తట్టుకోవడానికి ఎక్కువుగానే రాయితీలు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే గూగుల్‌తో వస్తున్న లాభం కంటే.. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలే ఎక్కువ అని విమర్శలు వచ్చాయి. కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే.. ఏపీ ప్రభుత్వం 22వేల కోట్ల రాయితీలు ఇచ్చిందని.. చెప్పారు. ఏపీలో ఉన్న ఆర్థిక పరిస్థితికి అంత అవసరమా.. ఇది రైట్ ఇన్వెస్ట్‌మెంట్ కాదు అని ఆయన విమర్శించారు. గూగుల్‌కి ఏమిచ్చారు అన్నది స్పష్టంగా ఎక్కడా చెప్పలేదు. మనీ కంట్రోల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో లోకేష్ మాత్రం భూమిని ఊరికే ఇవ్వలేదని మార్కెట్ ప్రైస్‌లో కొంత డిస్కౌంట్ ఇచ్చామని చెప్పారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భూమి విలువలో 25శాతం, కమర్షియల్ విద్యుత్‌లో యూనిట్‌కు ఒక రూపాయి... స్టేట్ జీఎస్టీ ఎస్జీఎస్టీలో పూర్తిగా మినహాయింపు, స్టాంప్ డ్యూటీ, ఎలక్ట్రిసిటీ డ్యూటీ మినహాయింపులు ఇచ్చారని చెబుతున్నారు. దీని ద్వారా వచ్చే లాభం ఇన్ సెంటివ్ లను మించి ఉంటుందని ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం లేదు. మిగతా రాష్ట్రాల్లో ఈ స్థాయిలో రాయితీలు లేవని చెబుతున్నారు. ఇప్పుడు ప్రజల్లో ఆందోళనకు కారణమైన అంశం ఇది. ఇతర దేశాల్లో డేటా సెంటర్లపై వ్యతిరేకత ఉందని.. దీనికి భారీ ఎత్తున నీళ్లు అవసరం అవుతాయని.. వైజాగ్‌లో డేటా సెంటర్ చుట్టుపక్కల భూగర్భ జలాలు అడుగంటి పోతాయని.. అక్కడ భూములు కొనొద్దని చాలా ప్రచారాలు జరుగుతున్నాయి. ఈ ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవాలి. ఈ డేటాసెంటర్‌కు ఎంత నీరు అవసరం అవుతుందన్న డాక్యుమెంట్ లేదు. అయితే ఓపెన్ ంఎ సోర్సుల ద్వారా అంచనా కట్టింది ఏంటంటే.. గూగుల్ డేటా సెంటర్‌కు ప్రతిరోజూ 11-19 మిలియన్ లీటర్ల నీరు అవసరం అని లెక్క గట్టారు. వైజాగ్ కు సరిపడా నీరు అవసరం అవుతుందా అని పరిశీలిస్తే.. అంత ఉండకపోవచ్చు. విశాఖపట్టణానికి ప్రతిరోజూ 400 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం అవుతోంది. ఏడాదికి 146 బిలియన్ లీటర్లు అవసరం.. డేటా సెంటర్‌కు ఏడాదికి 4-7 బిలియన్ లీటర్లు అవసరం. విశాఖ అవసరాల్లో 3-5% అవసరం అవుతుందని అర్థం అవుతోంది. ఈ లెక్కల ప్రకారం ఏడాదికి 0.25ఓఎ అవసరం. అయితే ఇది అధికారిక సమాచారం కాదు. ఇది గోదావరి నుంచి ఇస్తామని చెబుతున్నారు కానీ.. ఏంత అనే క్లారిటీ లేదు. ఇది మరో ముఖ్యమైన విషయం. దీనిపై కూడా ప్రభుత్వం నుంచి ఎంత అవసరమో చెప్పలేదు. ఓపెన్ సోర్సులో ఉన్న సమాచారం ప్రకారం 1 ఉచి డేటా సెంటర్‌ను ఒక గంట నిర్వహించాలంటే.. గిగా వాట్ విద్యుత్ అవసరం. ఇది ఒక రోజుకు 24 మిలియన్ వాట్ అవర్ అవసరం అవుతుంది. వైజాగ్ సిటీ మొత్తం ఉపయోగించేది రోజులు 18 మిలియన్ వాట్ అవర్. అంటే వైజాగ్ వాడే విద్యుత్ కంటే.. 30శాతం ఎక్కువ. ఈ లెక్కలు కరెక్టు అని కాదు.. అందుబాటులో ఉన్న సమాచారం మాత్రమే. అయితే దీనిపై లోకేష్ ఓ క్లారిటీ ఇచ్చారు. దీని కోసం ప్రత్యేకంగా గ్రిడ్ ఏర్పాటు చేస్తున్నామంటున్నారు. ఎంత విద్యుత్ అవసరమో చెప్పలేదు కానీ.. ఆ విద్యుత్ మొత్తం రెన్యువల్ ఎనర్జీ.. అంటే సోలార్, విండ్, స్టోరేజ్ ద్వారా చేస్తామన్నారు. ప్రత్యేకమైన గ్రిడ్ ఏర్పాటుకు గూగుల్ పెట్టుబడి పెడుతుందని.. ఆ విద్యుత్‌లో తాము డిస్కౌంట్ ఇస్తామని లోకేష్ చెప్పారు. అయితే ఈ గ్రిడ్ ద్వారా వచ్చే విద్యుత్ సరిపోతుందా.. పీక్ అవర్స్ లో సరిపోకపోతే.. థర్మల్ విద్యుత్ వాడాల్సి ఉంటుందన్న విమర్శలు ఉన్నాయి. దీనిపై స్పష్టత లేదు, గూగుల్ విషయంలో మరో విమర్శ.. ఇది చాలా రహస్యంగా ఉంచడం గురించి. పెట్టుబడులు కన్‌ఫామ్ అయ్యే వరకూ రహస్యంగా ఉంచడం అనేది వ్యూహాత్మక నిర్ణయమే. కానీ పారదర్శకతపై సందేహాలు వస్తున్నప్పుడు క్లారిటీ ఇవ్వాల్సి ఉంటుంది. గూగుల్ పెట్టుబడి పెట్టడానికి ముందు రోజు కూడా ప్రభుత్వ అధికారిక ప్రెస్‌నోట్‌లో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి అన్నారు. కానీ.. ఒప్పందం కుదిరిన తర్వాత.. అది 15 బిలియన్ డాలర్లు అని చెప్పారు. ఏకంగా 40వేల కోట్ల పెట్టుబడి పెరిగి పోయింది. ఒక్క రోజులో అంత పెరుగుదల ఎలా సాధ్యం అయింది.? గూగుల్‌తో పాటు.. అదానీ, ఎయిర్‌టెల్ చేరాయి. ఇదంతా ఎలా జరిగిందన్న విషయంలో పారదర్శకత లేదన్న వ్యాఖ్యానాలు ఉన్నాయి. ఇవి కాకుండా.. డేటా సెక్యూరిటీ.. డేటా సావరినీటి వంటి విషయాలపైనా చర్చ జరుగుతోంది. అయితే ఇండియాకు సంబంధించిన డేటా దేశం దాటి పోదని.. ఆ విషయంలో చట్టపరమైన రక్షణ ఉందని లోకేష్ చెప్పారు. కానీ పైన చర్చించిన మిగిలిన విషయాలపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదు.

# కొలికపూడిపై చర్యలకు రంగం సిద్ధం

**విజయవాడ -సూర్య వాస్తవం, అక్టోబరు 24:**
రాజకీయాలలో ఉన్నప్పుడు ఒక మాటకు కట్టుబడి ఉండాలి. ఒక పార్టీ గుర్తు మీద గెలిచినప్పుడు.. పార్టీ విధానాలకు లోబడి పని చేయాలి. అలా కాకుండా గెలిచిన తర్వాత నా ఇష్టం వచ్చినట్టు చేస్తా.. నాకు నచ్చినట్టు ఉంటా.. అని అంటే కుదరదు. ప్రస్తుతం ఏపీలోని టిడిపి లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ పార్టీ తిరువూరు ఎమ్మెల్యే అడ్డగోలుగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికే ఒకసారి ఆయన అధినేత ఆగ్రహాన్ని చవిచూశారు. ఇప్పుడు ఏకంగా మరింత కవ్వింపు చర్యలకు దిగారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తిరువూరు నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా కొలికపూడి శ్రీనివాసరావు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. అంతకుముందు శ్రీనివాసరావు కొన్ని ప్రైవేట్ న్యూస్ చానల్స్ డిబేట్ల లో పాల్గొనేవారు. విషయ పరిజ్ఞానం ఉన్న నేపథ్యంలో శ్రీనివాసరావు కు చంద్రబాబు టికెట్ ఇచ్చారు. వైసిపి పరిపాలనపై విసుగు చెందిన ప్రజలు శ్రీనివాసరావుకు జై కొట్టారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ఏదో ఒక వివాదంలో శ్రీనివాసరావు ఉంటూనే ఉన్నారు.. అప్పట్లో టిడిపి నేత రమేష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు ఆందోళన చేశారు. ఏకంగా ధర్నా చేసి తిరువూరులో సంచలనం సృష్టించారు. దానిని మర్చిపోయిన తర్వాత ఇంకా కొన్ని భూ వివాదాలలో వేలు పెట్టారు. ఇవన్నీ కూడా పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారిపోయాయి. దీనికి తోడు ఆయన వ్యవహార శైలి కూడా కింది స్థాయి కార్యకర్తలకు ఇబ్బందికరంగా మారింది. ఇటీవల కాలంలో శ్రీనివాసరావు మీద అధిష్టానానికి విపరీతంగా ఫిర్యాదులు వస్తున్నాయి. అప్పట్లో రమేష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు ఆందోళన చేసినప్పుడు.. వైసిపి అనుకూల మీడియా విపరీతమైన ప్రచారం కల్పించింది. శ్రీనివాసరావుతో అప్పట్లో చంద్రబాబు మాట్లాడారు. ఆ తర్వాత సమస్య పరిష్కారానికి కృషి చేశారు. అంతటితోనే శ్రీనివాసరావు ఆగలేదు. ఇప్పుడు ఏకంగా విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని చిన్ని పై శ్రీనివాసరావు విమర్శలు చేశారు. ఇందులో డబ్బుల వ్యవహారాన్ని తెరపైకి తీసుకురావడంతో ఒక్కసారిగా సంచలనంగా మారింది. తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి తాను చిన్నికి ఐదు కోట్లు ఇచ్చినట్టు శ్రీనివాసరావు ఆరోపించారు. బ్యాంకు స్టేట్మెంట్ కూడా వాట్సాప్ పెట్టారు.. అనేక పర్యాయాలు తాను డబ్బులు పంపించినట్టు అందులో శ్రీనివాసరావు పేర్కొన్నారు. అయితే దీనిపై చిన్ని కూడా స్పందించారు. దొంగే దొంగని అరుస్తున్నాడని.. ఆ ఆరోపణలపై సాక్ష్యాలు కూడా ఇవ్వాలని చిన్ని డిమాండ్ చేశారు. తాను డబ్బులు సంపాదించుకోవాలనుకుంటే తిరువూరు దాకా అవసరం లేదని.. ఎలాంటి వ్యాపారాలు చేసిన సరే డబ్బులు వస్తాయని చిన్ని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై శ్రీనివాసరావు, చిన్నిని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శుక్రవారం ఎన్టీఆర్ భవన్ కు రావాలని ఆదేశాలు జారీ చేశారు. టిడిపి అనుకూల మీడియా మాత్రం శ్రీనివాసరావు వ్యవహార శైలిపై మరో విధంగా కథనాలను ప్రసారం చేస్తోంది. శ్రీనివాసరావుకు ఇప్పటికే అనేక అవకాశాలను చంద్రబాబు ఇచ్చారని.. ఇకపై ఇచ్చే ప్రసక్తి లేదని.. పార్టీ నుంచి బయటికి పంపించడమే మిగిలి ఉందని చెబుతున్నాయి. దీంతో శ్రీనివాసరావుకు ఉద్వాసన తప్పదని తెలుస్తోంది. అయితే శ్రీనివాసరావును బయటికి పంపించే విషయంపై ఇంతవరకు టిడిపి అధికారికంగా ప్రకటన చేయలేదు. ప్రస్తుతం చంద్రబాబు విదేశాలలో ఉన్నారు. శ్రీనివాసరావు వ్యవహారంపై ప్రభుత్వం నుంచి ఒక క్లారిటీ రావాలంటే ఇంకా కాస్త సమయం పడుతుందని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ శ్రీనివాసరావు వల్ల కూటమి ప్రభుత్వానికి ఇబ్బంది తప్పదం లేదని సమాచారం.

# మరింత బలపడనున్న త్రివిధ దళాలు

**న్యూఢిల్లీ -సూర్య వాస్తవం, అక్టోబరు 24:**



భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళాల కోసం దాదాపు రూ.79 వేల కోట్ల విలువైన కీలక రక్షణ కొనుగోళ్లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ కొనుగోలు మండలి ఆమోదం తెలిపింది. తొలిదశ ఆమోదంతో.. దేశ రక్షణ సామర్థ్యాలు గణనీయంగా పెరగనున్నాయి. ఇండియన్ నేవీకి ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్‌లు, సముద్రపు దొంగల నిరోధక పాత్రల కోసం 30ఎంఎం నేవల్ సర్ఫేస్ గన్స్, డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన అడ్వాన్స్‌డ్ లైట్‌వెయిట్ టార్పెడోలు వంటి వాటి కొనుగోలుకు ఆమోదం లభించింది. ఇక ఇండియన్ ఆర్మీ కోసం.. నాగ్ క్షిపణి వ్యవస్థ ఎంకే-ఎఎ, నిరంతర ఎలక్ట్రానిక్ నిఘా కో సం జీబీఎమ్ఈఎస్, లాజిస్టిక్ మద్దతు కోసం హెచ్‌ఎంవీల కొనుగోలుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు.. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కోసం సీఎల్‌ఆర్‌టీఎస్, సీఎల్‌ఆర్‌డీఎస్ వంటి అత్యా ధునిక వ్యవస్థల కొనుగోళ్లకు ఆమోదం లభించింది. భారత నౌకాదళం, కోస్ట్ గార్డ్ సామర్థ్యాలను పెంచడానికి అనేక ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్‌లు కొనుగోలు చేయడంతో నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ త్రివిధ దళాలతో కలిసి ఆపరేషన్లు చేపట్టగలుగుతుంది. శాంతి పరిరక్షణ, మానవతా సహాయం, విపత్తు ఉపశమనం వంటి మిషన్లలో కూడా ఈ ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్‌లు కీలకం కానున్నాయి. ఇక 30 ఎంఎం నేవల్ సర్ఫేస్ గన్స్ సముద్రంలో తక్కువ తీవ్రత గల ఆపరేషన్లు, సముద్రపు దొంగల నిరోధక పాత్రలలో నౌకాదళం, కోస్ట్ గార్డ్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచనున్నాయి. డీఆర్‌డీఓకు చెందిన నావల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లాబొరేటరీ దేశీయంగా అభివృద్ధి చేసిన అడ్వాన్స్‌డ్ లైట్‌వెయిట్ టార్పెడోలు.. సంప్రదాయ, అణు, మిడ్జెట్ జలాంతర్గాములను లక్ష్యంగా చేసుకోగలవు. 76 ఎంఎం సూపర్ రాపిడ్ గన్ మౌంట్ కోసం ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ సెర్చ్ అండ్ ట్రాక్ సిస్టమ్, స్మార్ట్ మందుగుండు సామగ్రి కొనుగోలుకు కూడా ఆమోదం లభించింది. సైన్యం కోసం భూతల యుద్ధ సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ కొనుగోళ్లు సహాయపడనున్నాయి. ట్రాక్డ్ వెర్షన్ అయిన నాగ్ క్షిపణి వ్యవస్థ ఎంకే-ఎఎ కొనుగోలుతో శత్రు యుద్ధ వాహనాలు, బంకర్లు, ఇతర రక్షణ కట్టడాలను సమర్థవంతంగా నియంత్రించే సామర్థ్యం భారత సైన్యానికి లభిస్తుంది. గ్రౌండ్ బేస్డ్ మొబైల్ ఈఎల్ఐఎన్‌టీ ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ శత్రువుల ఎమిటర్‌ల నుంచి నిరంతర నిఘా సమాచారాన్ని సేకరించి అందిస్తుంది. మెటీరియల్ హ్యాండ్లింగ్ క్రేన్‌తో కూడిన ఈ హై మొబిలిటీ వెహికల్స్ వివిధ భౌగోళిక ప్రాంతాల్లో సైన్యానికి లాజిస్టిక్ మద్దతును గణనీయంగా మెరుగుపరుస్తాయి. భారత వైమానిక దళం కోసం కొలాబరేటివ్ లాంగ్ రేంజ్ టార్గెట్ సాచురేషన్/డిస్ట్రక్షన్ సిస్టమ్ ప్రతిపాదనకు రక్షణ శాఖ ఆమోదం కల్పించింది. ఈ వ్యవస్థ స్వతంత్రంగా టేకాఫ్, ల్యాండింగ్, నావిగేటింగ్, లక్ష్యాన్ని గుర్తించడం, మిషన్ ఏరియాలో పేలోడ్‌ను అందించడం వంటి సామర్థ్యాలను కలిగి ఉంటుంది.

## ముగిసిన టీచ్ టూల్ మాస్టర్ ట్రైనర్స్ రిఫ్రెషర్ ట్రైనింగ్




**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** అన్నమయ్య జిల్లాలో "టీచ్ టూల్ మాస్టర్ ట్రైనర్స్ రిఫ్రెషర్ ట్రైనింగ్" రెండురోజులపాటు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డైటు, రాయచోటీలో నిర్వహించబడింది. ముగింపు సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కే. సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ, "టీచ్ టూల్" అనేది ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మెరుగుపరచడానికి మరియు తరగతి గదిలో నాణ్యమైన అభ్యాసాన్ని అందించడానికి ఉద్దేశించిన ఒక ఆధునిక సాధనం అని తెలిపారు. ఈ సాధనం విద్యార్థుల అభిజ్ఞా మరియు సామాజిక-భావోద్వేగ నైపుణ్యాలను పెంపొందించడంలో, అభ్యాస సమయాన్ని పెంచడంలో మరియు బోధనా పద్ధతుల నాణ్యతను మెరుగుపరచడంలో మేలుచేస్తుందని కోర్స్ కోఆర్డినేటర్ సమగ్రశిక్ష అసిస్టెంట్ అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీ అసదుల్లా బాషా పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్లు తమ అనుభవాలను పంచుకుంటూ, "టీచ్ టూల్" కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో బోధనను అందించడానికి రాష్ట్ర విద్యాశాఖ చేపట్టిన నూతన ప్రయత్నం అని తెలిపారు. రెండు రోజులపాటు మొత్తం 61మంది జిల్లా రిసోర్స్ పర్సన్లకి శిక్షణ ఇవ్వబడింది. ప్రతిమండలం నుంచి ఇద్దరు డిఆర్పిలను ఎంపికచేసి, వారికి పూర్తి స్థాయి ట్రైనింగ్ అందించబడింది. వీరంతా త్వరలో తమ తమ మండలాల్లో టీచర్లకు ఈ శిక్షణను అందించనున్నారు.

## సేవ చేయడమే మానవత



**నంబులపూలకుంట, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** మానవ సేవే మాధవ సేవ అన్న సంకల్పంతో సేవ చేయడమే మానవతా లక్ష్యమని మానవతా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో సచివాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన మానవత స్వచ్ఛంద సంస్థ భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. ముఖ్య అతిధులు హాజరై ప్రసంగించారు. వ్యవస్థాపకులు మాట్లాడుతూ కష్టాలలో ఉన్నవారికి ఒక్క కన్నీటి బొట్టునైనా తొలగించడమే మానవుని లక్ష్యమని ప్రతి మానవుడు ఆచరించారన్నారు. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛినం అయిపోయాయి చిన్న కుటుంబాలు సైతం ఉన్న ఊరు గ్రామంలో లేకుండా విదేశాలకు పయనం కడుతున్నారు. వృద్యాప్యంలో ఆలనా పాలనా చూడాల్సిన బిడ్డలు వారి సంరక్షణలో లేకపోవడం వంటి దారుణమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. అలా కష్టాలలో ఉన్న కుటుంబాలను ఆదుకోవాడంలో ముందు ఉంటుదన్నారు. విద్య, వైద్యం కూడా పేదలకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి పలు జిల్లాల మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా తాసిల్దార్ దేవేంద్ర నాయక్, డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి, ఎంఈఓ సుబ్బిరెడ్డి, ఎస్సై వలి భాష, ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ పిచ్చయ్య, హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి, సెంట్రల్ కమిటీ డైరెక్టర్ గోపి, అవటల రామానుజుల రెడ్డి, ఆత్మీయ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మానవతా మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, సెక్రటరీ సీఎం గంగిరెడ్డి, ట్రెజరర్ దండే రవిశంకర్, డైరెక్టర్లు తోపిరెడ్డి శివారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురిసిన వర్షాలకు అన్నమయ్య జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాధ నాయుడుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షానికి రైతులు సాగుచేసిన పంటలు నష్టపోయారన్నారు. జిల్లాలో కురుస్తున్న వర్షానికి నియోజకవర్గాల వారీగా దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు పరిశీలించి నష్టపోయిన రైతులను గుర్తించి వెంటనే ప్రభుత్వానికి నివేదికలో అందజేసి పరిహారం అందేలా చూడాలన్నారు. అలాగే రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు ఇన్సూరెన్స్ మంజూరు చేసి రబీ సీజన్ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు 90 శాతం సబ్సిడీతో మంజూరు చేసి రైతులను కాపాడే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు.

# రోడ్డు భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలి





- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం క్రైమ్, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** జిల్లాలో రోడ్డు భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్‌కి ఇబ్బంది లేకుండా వాహనాల పార్కింగ్ స్థలాలను గుర్తించాలని, నగరపాలక సంస్థ, ట్రాఫిక్ అధికారులు జాయింట్ తనిఖీ చేసి ప్రైవేట్ భూములను కూడా గుర్తించాలన్నారు. గుత్తి - గుంతకల్లు రోడ్‌లోని రోడ్ మరియు ఆర్‌ఓబిని, రాప్తాడు వద్ద రైల్వేలైన్ ఉన్న బ్రిడ్జిని త్వరితగతిన పూర్తి చేసి రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా బస్సులను ఆపేందుకు గుర్తించిన స్థలాల్లోనే మార్కింగ్ వేసి అక్కడే బస్సులు నిలిపేలా మున్సిపల్ కమిషనర్ తో సమన్వయం చేసుకొని ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్ఐసి వారు అభివృద్ధి చేసిన ఐరాడ్ యాప్ లో సిహెచ్సి మరియు ఏరియా ఆసుపత్రులు, ప్రైవేటు ఆసుపత్రులలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారి వివరాలను డేటా ఎంట్రీ చేయాలన్నారు. ఎప్పటికప్పుడు 100 శాతం డేటా ఎంట్రీ చేయాలని, పెండింగ్ ఉండడానికి వీలులేదని, డేటా ఎంట్రీకి సంబంధించి సంబంధిత సిబ్బందికి నిత్యం శిక్షణ నిర్వహించాలన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్, డిసిహెచ్ఎస్, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ లు వారి పరిధిలోని ఆసుపత్రులలో ఎన్ఐసి వారితో సమన్వయం చేసుకుని ఐరాడ్ యాప్ లో డేటా ఎంట్రీ నమోదు చేయించాలన్నారు. నగరంలోని తపోవనం బైపాస్ వద్ద జాతీయ రహదారిలో స్ట్రీట్ లైట్లను టౌన్ డీఎస్పీతో సమన్వయం చేసుకొని నేషనల్ హైవే వారు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుల్ ప్రాణాలు చాలా ముఖ్యమని, వారి ప్రాణాలు కాపాడేందుకు అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ..... రోడ్డు భద్రత చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిఎస్పీలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఈఈ షాకిర్, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, ఆర్.అండ్.బి ఈఈలు రాజగోపాల్, ప్రసాద్ రెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, డిసిహెచ్ఎస్ నవీన్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాటిస్తే "నెరవేరినట్లే"

### జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరే దిశగా ఎమ్మెల్యే అడుగులు

### ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాలతో రెవెన్యూ అధికారుల్లో కదలిక



**కదిరి, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** జర్నలిస్టులుగా పనిచేస్తూ దశాబ్ద కాలంగా గూడు లేక అద్దెలు చెల్లించలేక సొంతింటి కోసం ఎదురుచూసే జర్నలి స్టుల సొంతింటి కల నెరవేర్చ దిశగా ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ చొరవ చూపారు. ఎమ్మెల్యే మాటిస్తే నెరవేరినట్లేన్న చర్చ విస్తృతంగా వినిపి స్తున్నది. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సత్వరమే జర్నలిస్టులకు ఇంటి పట్టాలు అందజేసే విధంగా చొరవ తీసుకోవాలని రెవిన్యూ అధికారులకు ఆదేశించారు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు స్పందిస్తూ జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం ప్రభుత్వ భూములను పరిశీలించారు. రెవెన్యూ సర్వేయర్లు రెండు మూడు చోట్ల అనువైన ప్రభుత్వ స్థలాలను పరిశీలించి, రెవిన్యూ ఉన్నత స్థాయి అధికారు లకు తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయం లో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ను పలువురు జర్నలిస్టులు కలిసి స్థలాల అంశాన్ని ప్రస్తావించారు. స్పందించిన ఎమ్మెల్యే కంది కుంట కదిరి పట్టణంలోని జర్నలిస్టుల నివేశ స్థలాల అంశాన్ని త్వరితగతిన పరిష్కరించాలని కదిరి ఆర్ డి ఓ వి ఎస్ శర్మ, డిప్యూటీ తహసిల్దార్ ఈశ్వర్ ను ఆదేశించారు. దీంతో ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు వేగంగా అడుగులు వేశారు. శుక్రవారం పలువురు జర్నలిస్టు లు డిప్యూటీ తహసిల్దార్ ను సంప్రదించగా వెంటనే సర్వేయర్ ను పంపించి కదిరి పట్టణం కొత్త బైపాస్ రోడ్డు సమీపంలో జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం రెండు చోట్ల స్థలాలను పరిశీలించారు. దీంతో జర్నలిస్టు ఎల్లం రాజు మాట్లాడుతూ దశాబ్దకాలంగా సొంతింటి కోసం ఎదురుచూసే జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ చొరవ తీసుకోవడం హర్షనీయమని జర్నలిస్టుల తరఫున ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే చొరవ పట్ల పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# టెట్ పరీక్షపై ప్రభుత్వం పునః సమీక్షించాలి

### నోబుల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాస్ రాజు



అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 24: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పరీక్ష ద్వారా ఎన్నికయి దాదాపు 25 సంవత్సరాల పైబడి సర్వీస్ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులకు ఇప్పుడు పరీక్షలు నిర్వహించడం చాలా ఇబ్బందిగాను కష్టంగానూ ఉంటుందని దీనిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించాలని నోబెల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాయచోటి నందు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు .సుప్రీంకోర్టులో టెట్ పరీక్ష పై రివ్యూ పిటిషన్ దాఖలు చేసి మన వాదనలు వినిపించాలని కోరడమైనది గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మరియు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు గారు రాష్ట్రంలో ఉపాధ్యాయుల్లో ఉన్న గందరగోళ పరిస్థితికి ముగింపు పలకాలన్నారు. దేశవ్యాప్తంగా సుప్రీంకోర్టులో సెప్టెంబర్ ఒకటో తేదీన జారి చేసిన టెట్ పరీక్షల తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసి వాదించి తదుపరి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఇలాంటి వ్యవహారం నుండి ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించాలని నోబెల్ టీచర్ అసోసియేషన్ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడమైనది. 50 సంవత్సరాలు వయస్సు పైబడి న ఉపాధ్యాయులు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతూ ఎంతో ఆందోళన లకు గురవుతున్న విషయాన్ని గుర్తించి ఈ సమస్య నుండి ఉపశమనం కలిగించాలన్నారు. 2003 డీఎస్సీ ద్వారా నియామకాలు పొందిన ఉపాధ్యాయులకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఆదేశాల మేరకు అతి త్వరలో పాత పెన్షన్స్‌కి అమలకు నిర్ణయం తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రూ. టా.రాష్ట్ర కన్వీనర్ షేక్ మహమ్మద్ హాషిం, పాలెం రాజా వెంకటరమణ శ్రీనివాసులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సుబ్బారెడ్డి
- డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్





**డోన్, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 24:** హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ కి చెందిన బస్సు నిన్న అర్ధరాత్రి మూడు గంటల సమయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా, చిన్నటేకూరు వద్ద బైకును ఢీకొని అగ్ని ప్రమాదానికి గురైన సంఘటనలో 20 మంది మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నానని. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగం త్వరగా స్పందించి గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తుందని. మృతుల కుటుంబాలకు మరియు ప్రమాదం జరిగిన బాధితులకు సత్వర సహాయ అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా మా ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని అన్నారు.

# ఘనంగా బహదూర్ షా జఫర్ జయంతి

## మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వేడుకలు



**విజయవాడ, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం నాయకుడు బహదూర్ షాహ్ జఫర్ 1857లో భారతీయులలో ఆంగ్లేయుల పట్ల పెల్లుబికిన ఆగ్రహానికి ప్రతీకగా నిలచి ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి నాయకత్వం వహించిన చివరి మొగల్ పాలకుడు బహదూర్ షాహ్ జఫర్ 250వ జయంతి వేడుకలు ఘనంగా శుక్రవారం విజయవాడ నగరంలోని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఫరూఖ్ షిబ్లీ మాట్లాడుతూ మా పూర్వీకులు చేసిన స్వాతంత్ర ఉద్యమ త్యాగాలను మనం రాబోయే తరాలకు అందించడం మన అందరి బాధ్యత అని ఆ బాధ్యతను ప్రతి ఒక్కరు తుచ తప్పకుండా పాటించాలని అన్నారు. 14వ మొగల్ చక్రవర్తి అక్బర్ షాహ్ -2, ఆయన భార్య లాల్‌బాయిలకు 1775 అక్టోబరు 24న జన్మించారు. బహదూర్ షాహ్ జఫర్ ఆధ్యాత్మిక -లౌకిక విజ్ఞానార్జన తోపాటుగా యుద్ధ విద్యలలో సుశిక్షితులయ్యారు. ఆంగ్లేయుల పెత్తనం అతిశయించడంతో అసంతృప్తిగా ఉన్న ఆయన మీరట్‌లో ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారుల మీద తిరగబడిన స్వదేశీ సైనికులు ఢిల్లీకి తరలి వచ్చి 1857 మే 11న ఎర్రకోటలోకి ప్రవేశించడంతో, మే 12న చక్రవర్తి హెూదాలో ఆయన దర్బారు నిర్వహించారు. ఆ తరువాత పలు నియామకాలు చేస్తూ ఆంగ్లేయుల మీద బహదూర్ షాహ్ జఫర్ యుద్ధం ప్రకటించారు. ఆయనతో కలసి వచ్చిన తిరుగుబాటు నాయకులతో మహా పరిపాలనా వ్యవహార మండలిని ఏర్పాటు చేసి హిందూ-ముస్లింలనే తేడా లేకుండా, విధేయత, సమర్థతలను బట్టి బాధ్యతలను అప్పగించారని ఆయన కొనియాడారు. ఏ మతస్థుని మనోభావాలకు విఘాతం కలుగకుండా పలు విప్లవాత్మక చర్యలను తీసుకున్నారు. మాతృభూమి నుండి పరాయి పాలకులను పాలద్రోలమని ఇటు స్వదేశీ సైనికులకు, అటు ప్రజలకు బహుదూర్ షాహ్ జఫర్ తన చారిత్రాత్మక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఆంగ్లేయులను తరిమివేసి ఎర్రకోట మీద పూర్తి పట్టు సాధించాక, ఢిల్లీ బయట పలు ప్రాంతాలలో సాగుతున్న తిరుగుబాట్లను గమనించి, ఆ యోధులందర్నీ ఢిల్లీకి రమ్మని ఆయన ఆహ్వానించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆ క్రమంలో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి స్ఫూర్తి కేంద్రంగా మారిన ఢిల్లీని తమ పట్టు నుండి జారి పోనివ్వరాదని స్వదేశీ యోధులు, పునరాక్ర మించుకోవాలని ఆంగ్లేయ అధికారులు వేసిన ఎత్తుగడల మధ్య 1857 సెప్టెంబరు 14 వరకు స్వదేశీ యోధులు, కంపెనీ బలగాల మధ్య 72 పోరాటాలు సాగాయి. 1857 సెప్టెంబరులో ఢిల్లీ పోరాటం చివరి దశకు చేరుకుంది. ఆంగ్లేయులు తమ బలగాలన్నిటిని కూడదీసుకుని ఢిల్లీ మీద మూకుమ్మడిగా విరుచుకుపడ్డారని తెలిపారు. ఆ పోరాటంలో కంపెనీ సైన్యాలు ఢిల్లీ రక్షణ వలయాన్ని ఛేదించుకుని సెప్టెంబరు 14న ఎర్రకోటలోకి చొచ్చుకు వచ్చాయి. చివరకు 19న ఎర్రకోటను పునరాక్రమించు కోవడంతో చక్రవర్తి జఫర్ తన పరివారంతో సెప్టెంబరు 20న హుమాయూన్ సమాధి భవనం వద్ద తలదాచుకోగా ఆయనను 21న అరెస్టు చేశారు. అనంతరం విచారణ జరిపి ఆయనను నేరస్థుడిగా ప్రకటించి 1858 డిసెంబరు 4న రంగూన్‌కు పంపారు. ఈ విధంగా భారతదేశంలోని ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ శక్తుల ఐక్యతకు కేంద్ర బిందువుగా నిలచిన చివరి మొగల్ చక్రవర్తి, ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం నాయకులు బహదూర్ షాహ్ జఫర్ మాతృభూమిని నిరంతరం తలచుకుంటూ, 'జఫర్ నీ వెంతటి దురదృష్టంతుడివి ! నువ్వెంతగానో ప్రేమించిన మాతృభూమిలో నీ సమాధి కోసం రెండు గజాల చోటుకు కూడా నీవు నోచుకోలేదు' అంటూ బాధతో వాపోతూ 1862 నవంబరు 7న రంగూన్ జైలులో కన్నుమూశారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు షమ్మీ, పజ్లు, సలీం, రబ్బాని, ఇమామ్ భాష తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సారూ మీరైనా కనికరించండి

- భారీ వర్షానికి కాలువ తెగిపోయి సుమారు రెండు నెలలు గడుస్తోంది
- ఇంటిలోకి పోవాలంటే వెనుక గోడ దూకాల్సిందేనా వృద్ధులమని కాస్త కూడా జాలి లేదు
- గోడ కట్టి, రోడ్డు వేశారు.. కాలువపై మూత మరిచారు




**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం రాయచోటిలోని కొత్తపేట రామాపురంలో ఇటీవల కురిసిన వర్షానికి మున్సిపల్ పార్క్ పక్కనే మురికి కాలువ పూర్తిస్థాయిలో కొట్టుకొని పోవడం అందరికీ తెలిసిన విషయమే అందుకు సంబంధించిన సమీపంలోని చిన్న కాల్వ లో పాప పడి మృతి చెందిన సంఘటన కూడా సంబంధిత అధికారులు కూడా పర్యవేక్షణ కూడా చేయడం జరిగింది. అయినప్పటికీ ఆ మురికి కాలువకు గోడ నిర్మించి రోడ్డు వేసి కాల్వ పై కప్పు వేయకుండా వదిలి వేయడంతో అటువైపు పార్కులోకి వచ్చి పోయే ప్రజలు విద్యార్థులు ప్రతి ఒక్కరు తొంగి చూసి కాలువలోపడే సందర్భం కూడా ఉందని అంతేకాకుండా కాలువకు ఎదురు బాగానే ఉన్న ఇంటి లో గల వృద్ధులు గత రెండు నెలలుగా ఇంటిలోకి వెళ్లేందుకు దారి లేకపోవడంతో వెనుక పక్క పార్కు కాంపౌండ్ గోడ ఎక్కి దూకాల్సిన పరిస్థితి నెలకొందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వృద్ధులు అని కూడా ఎవరు అధికారులు దయదాల్చడం లేదని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కాలువ పైకప్పు వేయమంటే వెయ్యమంటూ పదేపదే చెబుతున్నారంటూ వారు తీవ్ర ఆవేదనతో పేర్కొన్నారు. ఇలాగే ఉంటే వృద్ధులు కాలువలో పడిపోయే ప్రమాదం ఉందని ఇప్పటికీ తమ కొడుకు రాంబాబు మూడు నాలుగు సార్లు కాలువలో పడి దెబ్బలు కూడా తగిలినట్లు ఆమె వాపోయారు. తమతో పాటు అందరికీ నోటీసులు ఇచ్చి అన్ని ఆక్రమనలు కొట్టేస్తామని తమ ఇంటి వద్దనే కేవలం గోడగట్టి కనీసం కప్పు కూడా వేయకుండా వదిలిపోవడంపై కాస్తయినా తమపై దయలేదా మేము వృద్ధులము కాదా పేదవారంటే అధికారులకు అంత అలుసా అంటూ వారు తీవ్ర ఆవేదన గురవయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తమ ఇంటి ముందు కాలువ పైకప్పు వేసేలా చొరవ తీసుకోవాలంటూ కలెక్టర్ సారు మీరే కాపాడాలి అంటూ వారు వేడుకుంటున్నారు.






# మా ప్రాణాలు కాపాడి.. న్యాయం చేయండి

- గంజాయి ముఠాతో అర్ధరాత్రి దాడికి దిగుతున్న ఆసిఫా బ్యాచ్
- ఆసిఫాను అరెస్ట్ చేయాలని డీఎస్పీ కార్యాలయం ముందు గుంతకల్ హిజ్రాల నిరసన

**గుంతకల్, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** అనంతపురానికి చెందిన ఆసిఫా నుంచి మాకు ప్రాణహాని ఉందని అతడి నుంచి రక్షించి మాకు న్యాయం చేయండి మహాప్రభువు అని గుంతకల్లుకు చెందిన హిజ్రాలు పోలీసులను వేడుకున్నారు. గుంతకల్ పట్టణంలోని డిఎస్పీ



కార్యాలయం ముందు హిజ్రాలు నినాదాలు చేస్తూ శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురానికి చెందిన ఆసిఫా అనే వ్యక్తి లక్షలకు లక్షలు కావాలంటు బెదిరిస్తున్నాడని అతనికి నిత్యం డబ్బులు అందజేస్తున్న ఇంకా కావాలని లేకపోతే ప్రాణాలు తీస్తానని బెదిరిస్తున్నట్లు తెలిపారు. డబ్బులు ఇవ్వకపోతే తమ ఇళ్లకు వచ్చి సామాగ్రిని ధ్వంసం చేసి కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నట్లు తెలిపారు. ఈ అరాచకం గత తొమ్మిది నెలల నుండి జరుగుతున్న పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఆ వ్యక్తి హిజ్రా కాదని పగలు ఒక వేషం లోను రాత్రి మరో వేషంలో ఉంటాడని డబ్బుల కోసం వేషాలు మారుస్తున్నట్లు వివరించారు. వెంటనే ఆ వ్యక్తిని



అరెస్టు చేసి న్యాయం చేయాలని పోలీసుల కాళ్ళు పట్టుకొని వేడుకొన్నారు. పై అధికారులతో మాట్లాడి ఆ వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకుంటామని నచ్చా చెప్పి పోలీసులు పంపించారు. అనంతరం డిఎస్పీ కార్యాలయం నుండి రోడ్డు వరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు.

## వర్షం వస్తే కాలనీలు మునిగిపోతున్నాయి

- ఐఏబీ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- తాగునీటి సమస్య, నడిమివంక ప్రొటెక్షన్ వాల్‌పై విజ్ఞప్తులు
- 60ఎం.ఎల్.డి నీరు ఇస్తామన్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల
- నడిమివంక ప్రొటెక్షన్ వాల్‌కు నిధుల విడుదలపై హామీ





**అనంతపురం క్రైమ్, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** వర్షం వచ్చిందంటే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పలు కాలనీలు నీట మునుగుతున్నాయని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఐఏబీ సమావేశంలో ప్రస్తావించారు. అనంతపురం జెడ్పి ప్రాంగణంలోని డి.పి.ఆర్.సి మీటింగ్ హాల్ లో జిల్లా నీటిపారుదల సలహా బోర్డు సమావేశం జరిగింది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో పాటు అనంతపురం, కర్నూలు, వైఎస్సార్ కడప జిల్లాల ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ఆనంద్ తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో తాగునీటి కొరత తీర్చేందుకు 60ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ నిర్మాణం చేసినట్టు చెప్పారు. దీనికి పూర్తిస్థాయిలో నీరు అందితే రుద్రంపేట, నారాయణ పురం, రాజీవ్ కాలనీ, అనంతపురం రూరల్ పంచాయతీలకు తాగునీటి సమస్య తీరు తుందన్నారు. దీనిపై మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ 60ఎం.ఎల్.డి నీరు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నడిమివంకకు ప్రొటెక్షన్ వాల్ లేకపోవడం వలన వర్షాలు వచ్చిన సమయంలో కాలనీల్లోకి నీరు వస్తోందన్నారు. గురువారం రాత్రి కురిసిన వర్షానికి కూడా 5కాలనీల్లోకి నీరు చేరిందన్నారు. ప్రొటెక్షన్ వాల్ కు సంబంధించి ప్రతిపాదనలు పంపామని.. జల వనరుల శాఖ కూడా ఆమోదం తెలిపిందన్నారు. అయితే ఆర్థికశాఖ వద్ద క్లియరెన్స్ రావాల్సి ఉందన్నారు. నిధుల సమస్య ఉందన్న మంత్రి పయ్యావుల కేశవ్ త్వరలోనే దీనికి ఆమోదం తెలుపుతామని హామీ ఇచ్చారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్




**కదిరి, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** నేషనల్ సోషల్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో కదిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్మిత ఆదేశాల మేరకు పట్టణంలోని ఎర్రగుంట్ల పల్లి ఆవరణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎర్రగుంట్ల పల్లి లోని పలు చోట్ల నుండి పరిసరాలను శుభ్రం చేస్తూ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛభారతకు బాసటగా నిలిచారు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ యూనిట్ 1 డాక్టర్ ఎం కృష్ణ నాయక్, యాసిన్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పాత్రికేయులు



**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** గుత్తి మండలం ఊటకల్ గ్రామంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మిద్దె ఓబులేష్ ఆహ్వానం మే రకు అన్న మిద్దె పెద్దబందన్న కుమా రుడు నవీన్ కుమార్ మధుమతి లా వివాహ వేడుకలకు పాల్గొన్న బీఎస్పీ పార్టీ నాయకుడు యం రామాంజనే యులు మిద్దె ఓబులేష్ స్నేహితులు ఆదినారాయణ రాజు నరసింహులు రంగా మిద్దె రంగా వారు బంధుమి త్రులు నూతన వధూవరులను ఆశీ ర్వదించడం జరిగినది.

## బస్సు ప్రమాద ఘటన తీవ్రంగా కలిచి వేసింది

- మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- ప్రభుత్వం మృతుల కుటుంబాలకు అండగా ఉంటుందన్న ఎమ్మెల్యే



**అనంతపురం క్రైమ్, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనలో బస్సులోనే చాలామంది ప్రయాణికులు సజీవదహనం అవ్వడం అత్యంత దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన కోరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్సలు అందుతున్నాయన్నారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేసిన కమిషనర్



**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** గుత్తి పట్టణంలో వర్షాలు కురుస్తుండటంతో అత్యవసర చర్యలకు హెల్ప్ లైన్ నెంబర్ 910098 6901 ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా తెలిపారు. రాష్ట్ర వాతావరణ శాఖ, జిల్లా కలెక్టర్ అనంతపురం ఆదేశాల మేరకు గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పట్టణ ప్రజలు అప్ర మత్తంగా వుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ బి.జబ్బార్ మియా ఈ ప్రకటన ద్వారా తెలియ జేశారు.ముఖ్యముగా జాగ్రత్త లు గా పాత పడిన ఇంటిలో,పాత గో డల వద్ద ఉండకూడదు,విద్యుత్ స్థం భాలు మరియు తీగలు ఉన్న ప్రాంతా లలో జాగ్రత్తగా వెళ్ళాలి, కరెంట్ కి సంబందంచిన పనులు చేయవద్దు,కరెంట్ ప్రవహించే స్తం భాలకు తాకకూడదు,చిన్న పిల్ల లు బయట ఆడుకోవడానికి వెళ్ల కుండా చూసుకోవాలి,వర్షం పడు తున్నపుడు రోడ్డు మీద,చెట్ల కింద ఉండకూడదు,శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యందు నివాసం ప్రమాదక రమని విజ్ఞప్తి చేస్తూ సురక్షిత ప్రాం తాలకు చేరుకోవాలని తెలియజే స్తూ వర్షం నీటి వలన సీజనల్ వ్యాధులు ప్ర బలకుండా ఆరోగ్యా న్ని కాపాడుకొనుటకు గోరు వెచ్చ ని నీరు తాగుతూ ఆ రోగ్యం పట్ల జాగ్రత్తలుతీసుకోవాలని కోరుతున్నామని మునిసిపల్ కమీషనర్ బి. జబ్బార్ మియా గారు తెలిపారు. దయచేసి పై జాగ్రత్తలు పాటించి అత్యవసర సహాయాల కొరకు మునిసిపల్ హెల్ప్ లైన్ నెంబర్ 9100986901 సదావకాశం ను సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ బి.జబ్బార్ మియా గారు మునిసిపల్ ఆఫీసు యందు ప్రత్యేక హెల్ప్ లైన్ కౌంటర్ నెంబర్ సమాచారం ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ఉర్దూ విద్యార్థులకు డైరీల పంపిణీ



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ సమకూర్చిన డైరీల వల్ల విద్యార్థుల్లో విజ్ఞానం పెరుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి తెలిపారు,ఈ సందర్భంగా గోరంట్ల జిల్లా పరిషత్ ఉర్దూ హైస్కూల్ లో శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి 8, 9, 10 తరగతి తరగతుల విద్యార్థులకు ఉచితంగా మంత్రి సమితమ్మ ఆధ్వర్యం లో కూటమి నాయకులు అధికారులు విద్యార్థులకు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెనుగొండ నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో గల అన్ని ప్రభుత్వ హైస్కూలలో డైరీలు మంత్రి ఆదేశాల మేరకు అందజేస్తున్నామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో స్కూల్లో కమిటీ చైర్మన్ అయేషా అజ్మతుల్లా, మాజీ సర్పంచ్ నరేష్, మండల టీడీపీ నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, ఉత్తమ రెడ్డి,ఉమర్ ఖాన్, వార్డు సభ్యులు నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ సుబ్బరాయుడు, డైరెక్టర్ నబీరసూల్, దేవాంగం శ్రీనివాసులు, కురుబ మహేంద్ర,చాంద్ భాషా, వేణు, జయరామ్, శ్రీనివాసులు, శంకర్, కలిమ్ ఖాన్, గంగంపల్లి సుబహాన్, రోహిత్, రుద్ర, వెంకటేష్, త్యాగరాజు, ఉపాధ్యాయులు పైరోజ్ అహమద్,ఆరిఫ్ అలీ తో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా దేవా నరసింహప్పయాదవ్



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** గోరంట్ల మండలం లోని మల్లాపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పార్లమెంట్ కార్యదర్శి, దేవా నరసింహప్పయాదవ్ కు యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా పెనుగొండ పట్టణంలోని పార్లమెంటు సభ్యుల కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి అల్లుడు శశి భూషణ్ పటేల్ తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.

## విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో 10 ఫిర్యాదులు




**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** మండలం లోని గుమ్మయ్య గారి పల్లి సబ్ స్టేషన్ నందు శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు విద్యుత్ సమస్యల పై పరిష్కార వేదిక కార్యక్రమం ట్రాన్స్కో ఏఈ కృష్ణ శ్రీనివాసులు ఆధ్వర్యం లో నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి డివిజన్ ఎస్ఈ సంపత్ కుమార్, ఈ ఈ శివరామ్ పాల్గొన్నారు,మండలంలోని గ్రామాలలో విద్యుత్ సమస్యలు, కరెంట్ బిల్లులు మరియు నూతన గృహ విద్యుత్ సర్వీసులు, వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించి విద్యుత్ సమస్యలు ఉంటే సంబంధిత వినియోగ దారులు, రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించారు,వినియోగ దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు, ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసత్య సాయి జిల్లాను

# ప్రమాదాల రహితంగా మారుద్దాం

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఐపీఎస్



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** జిల్లాలో రహదారుల భద్రత మరియు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు,శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్‌తో కలిసి జిల్లా స్థాయి రహదారి భద్రతా సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో జీరో మృతి కేసులు నమోదు కావడానికి అధికారు లందరూ బాధ్యతా యుతంగా కృషి చేయాలన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ మాసాంతం వరకు జిల్లాలో 429 ప్రమాదాలు జరుగగా, 255మంది మృతి చెందారని, 233 ప్రాణాంతక కేసులు, 196 ప్రాణాంతకం కానివి, 483 మంది గాయ పడినట్లు అధికారులు నివేదించారన్నారు, జిల్లాలోని రహదారుల్లో బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు పూర్తి స్థాయిలో సూచిక బోర్డులు ఏర్పాటు చేసేలా కృషి చేయాలన్నారు. మలుపుల వద్ద జంగిల్ క్లియరెన్స్ లు ఎప్పటి కప్పుడు చేయడం వల్ల కూడా ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని ఆ మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి బ్లింక్లర్స్, ఫ్లాషెస్ ఏర్పాటు చేయాలి. జిల్లా నుంచి వెళ్లే ఎన్ హెచ్ రహదారులలోని అన్ని మీడియన్ ప్రాంతాలలో లైటింగ్ ఏర్పాట్లు పెంచాలన్నారు. అదే విధంగా ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డ్స్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పాలసముద్రం క్రాస్ వద్ద ట్రక్ లే బై ఉండి కూడా వాడడం లేదని దృష్టికి వచ్చిందని దాన్ని వాడుకలోకి తీసుకురావాలని సూచించారు. ఎన్ హెచ్ వారీగా ట్రక్ లే బై ఎన్ని ఉన్నాయి, అక్కడ సూచిక బోర్డులు ఉన్నాయా లేవా అన్న వివరాలను ఎన్హెచ్, సర్వే, రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంగా గుర్తించి తదుపరి సమావేశంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ లలో ప్రమాదాల నివారణకు పెద్ద పరిమాణంలో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. రంబుల్ స్ట్రిప్స్ తప్పని సరిగా వేయాలన్నారు. పాఠశాల బస్సులకు రివర్స్ చేసేటప్పుడు రేర్ కెమెరా ఉండాలని నిబంధనలను చెబుతున్నాయని, ప్రతి పాఠశాల బస్సుకు రేర్ కెమెరా ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించి, ఈ మేరకు పాఠశాల యాజమాన్యం నుంచి సర్టిఫికెట్ పొందాలని డిటిసి, డీఈఓలను ఆదేశించారు. హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని అలా చేసిన వారికి జరిమానాలు విధించాలన్నారు. ఈ అంశంపై రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలని ఇందుకు సోషల్ మీడియాను కూడా ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సమర్థవతమైన సిబ్బంది ఉండేలా చూడాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. జిల్లాకు అవసరమైన స్పీడ్ గన్స్ అందజేయాలని ఉన్నతాధికారులకు లేఖ సిద్ధం చేయాలని జిల్లా రవాణా శాఖ అధికారికి సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణకు సైన్ బోర్డ్స్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో లైసెన్సు సస్పెండ్ చేయాల్సిన వాటిని డిటిసికి పంపాలని ఎస్డిపిఓ లను ఆదేశించారు. హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి కూడా కారణాలను విశ్లేషించి నివేదికలు రూపొందించాలన్నారు. అధిక వేగాన్ని నియంత్రించడానికి స్పీడ్ గన్ వినియోగిస్తే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో డిటిసి, ఆర్ అండ్ బి ఎస్ఈ, ఎన్హెచ్ అధికారులు, ఆర్డీవోలు, డిఎస్పీలు, డిఎంహెచ్ఓ, డీఈవో, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు ఇష్టారాజ్యంగా నిలిపితే.. కఠిన చర్యలు

### రోడ్డుపై అడ్డంగా దుకాణాలు, వాహనాలు పెట్టరాదు - సీఐ బోయ శేఖర్






**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** పట్టణంలోని ప్రధాన రహదారి, ఆర్టీసి బస్టాండు వెళ్లే రహదారుల్లో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, నాలుగు చక్రాల వాహనాలు ఇష్టారాజ్యంగా ఎక్కడ పడితే.. అక్కడ నిలిపివేసి రాకపోకలకు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ బోయ శేఖర్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇన్స్ పెక్టర్ శేఖర్, ఎస్.ఐ రామచంద్రలు సిబ్బందిని వెంట బెటుకుని గోరంట్ల పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యంతో కలసి బస్టాండు కూడళి, ప్రధాన రహదారి, బైపాస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్కు క్రమబద్ధీకరిస్తూ తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్సెపెక్టర్ మాట్లాడుతూ.. బేకరి, హెూటల్స్, టీ స్టాల్స్, మిఠాయిల, కిరాణా దుకాణాల ఎదుట ఇష్టారాజ్యంగా వాహనాలు నిల పరాదని సూచించారు. ప్రధాన రహదారిలో రాకపోకలకు అంతరాయం కలిగించే విధంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు రోడ్డుపైనే నిలిపివేసి వెళ్లిపోవడం చేయరాదని, ఆ ప్రాంతంలో ఉన్న దుకాణందారులకు, ద్విచక్రవాహన దారులకు హెచ్చరించారు. దుకాణాలఎదుట గంటల తరబడి వాహనాలు నిపకుండా దుకాణం నిర్వాహకులే బాధ్యతలు తీసుకోవాలని వెల్లడించారు. కాదని ట్రాఫిక్కు అంతరాయం కలిగించే విధంగా వాహనాలు నిలిపితే జరిమానాలతో పాటు కేసులు నమోదు చేస్తామని స్పష్టీకరించారు. ప్రధానంగా బేకరిల ముందు గంటల తరబడి వాహనాలు నిలబడి ఉంటడంపై యజమానులకు మందలించారు. బస్టాండు కూడళి, ప్రధాన రహదారిలో ఉన్న దుకాణాల వద్దకు వెళ్లి వాహనాలు నిలపకుండా దుకాణం నిర్వాహకులే జాగ్రతలు పాటించాలనిచెబుతూ.. అక్కడున్న వాహనాలను తొలగించారు. రాకపోకలకు అంతరాయం కలగకుండా అందరూ సహకరించాలని సూచించారు. తోపుడు బండ్ల వ్యాపారస్తులు ఆర్టీసిబస్టాండు ప్రాంతాల్లో పెట్టుకోవాలని సూచించారు. తోపుడు బండ్లు అడ్డదిడ్డంగా పెట్టి వ్యాపారం చేసుకోరాదన్నారు. పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం సైతం ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా దుకాణం నిర్వాహకులకు తగిన సూచనలు చేశారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

- **మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**



**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** కూటమి ప్రభుత్వం అడ్డగోలుగా చేపట్టిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట పట్టణంలోని కిలివేటి నివాసంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 28న చేపట్టిన ప్రజా ఉద్యమ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను స్థానిక వైసీపీ నాయకులతో కలసి ఆవిష్కరించారు.ప్రభుత్వ మెడికల్ కళా శాలను ప్రైవేటు వ్యక్తులకు సీఎం చంద్రబాబు అప్పనంగా కట్టబెట్టడాని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలి పారు. మెడికల్ కళాశాలలను మంత్రులు ఎమ్మెల్యేలు ప్రైవేట్ కు అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 14 ఏళ్ళు సీఎంగా పనిచేసిన అని చెప్పు కునే చంద్రబాబు రాష్ట్రానికి ఇప్పటివరకు ఒక్క మెడికల్ కళాశాలను తీసుకురాలేకపోయారని విమర్శించారు.పది మెడికల్ కళాశాలను పూర్తి చేయాలంటే రూ.4800 కోట్లు ఖర్చు అవుతుందని, మూడు లక్షల కోట్ల బడ్జెట్ గల రాష్ట్రంలో ప్రజారోగ్యానికి ఈ మొత్తాన్ని ఖర్చు చేయలేరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలోనే 175 నియోజకవర్గాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజకీయ కక్షతో సీఎం చంద్రబాబు వైద్యవిద్యను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను తన అనుచరులకు కట్టబెట్టడం ద్వారా చంద్ర బాబు వేల కోట్ల దండుకోవాలని చూస్తున్నారని ఆరోపిం చారు. ప్రతి నియోజకవర్గంలో ఈనెల 29వ తేదీన వైఎస్ ఆర్సీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు చేపట్టి తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాలు అంద జేయనున్నామని ప్రకటించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,వైసీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి,నాయుడుపేట మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, నియోజకవర్గ నియోజకవర్గ వైసీపీ మహిళా అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బైన మల్లికార్జున్ రెడ్డి, మద్దాలి సోమశేఖర్ రెడ్డి, పాదర్తి హరినాద్ రెడ్డి,ముత్యాల రెడ్డి, చదలవాడ కుమార్,పేర్నాటి రాహుల్, పేట చంద్రారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.





# అడవి నేపథ్య ప్రేమకథ

హీరో రోషన్ కనకాల నటిస్తున్న చిత్రం 'మోగ్లీ 2025'. సందీప్ రాజ్ దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ 'సయ్యారే'ను మేకర్స్ విడుదల చేశారు. కాల భైరవ సంగీతం అందిస్తున్న ఈ పాటకు చంద్రబోస్ లిరిక్స్ అందించారు. ఈ సినిమా డిసెంబర్ 12న థియేటర్లలో విడుదల కానుంది. ఎంఎం కీరవాణి మాట్లాడుతూ,'మంచి సినిమా తీసిన సందీప్‌కి శుభాకాంక్షలు. కాలభైరవ మంచి పేరు, ప్రఖ్యాతులు తెచ్చుకోవాలి. 'సయ్యారే' పాట చాలా బాగుంది' అని అన్నారు.

'రోషన్ తొలి సినిమా 'బబుల్ గమ్'ని మేమే ప్రజెంట్ చేశాం. ఈ సినిమా చాలా పెద్ద స్పాన్ ఉంటుంది. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండే లవ్ స్టోరీ ఇది' అని నిర్మాత టీజీ విశ్వప్రసాద్ చెప్పారు. హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ, 'కాలభైరవ ఈ పాటని చాలా ప్రేమతో, కసితో చేశాడు. సందీప్ అద్భుతంగా తీశారు' అని తెలిపారు. 'చాలా మంచి సినిమా తీశాం. ఈ పాట మీకు నచ్చితే దానికి పది రెట్లు సినిమా నచ్చుతుంది' అని డైరెక్టర్ సందీప్ రాజ్ చెప్పారు. నిర్మాత కృతిప్రసాద్ మాట్లాడుతూ, 'సయ్యారే..' నా ఫేవరెట్ సాంగ్. కాలభైరవ అద్భుతమైన సాంగ్ ఇచ్చారు. ఇది హార్ట్ ఆఫ్ ది ఫిలిం. రోషన్, సాక్షి అద్భుతంగా నటించారు' అని అన్నారు.



# సౌండ్ కంట్రోల్‌లో పెట్టుకో..



బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబోలో రాబోతున్న సినిమా 'అఖండ 2: తాండవం'. ఇది వీరి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ 'అఖండ'కు సీక్వెల్. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ ద్వారా అఖండ పాత్రను పరిచయం చేసిన మేకర్స్ ఇప్పుడు ఇందులో బాలకృష్ణ చేస్తున్న మరో పాత్రను రివీల్ చేస్తూ 'అఖండ 2: బ్లాస్టింగ్ రోర్' టైటిల్‌తో మరో గ్లింప్స్ రిలీజ్ చేశారు.

ఇందులో బాలకృష్ణ పూర్తి స్థాయి మాస్ అవతార్‌లో హై-వోల్టేజ్ యాక్షన్‌తో మెస్మరైజ్ చేశారు. బోయపాటి శ్రీను తన సిగేచర్ స్టైల్‌లో బాలయ్యని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ఇందులో "సౌండ్ కంట్రోల్‌లో పెట్టుకో. ఏ సౌండ్‌కి నవ్వుతానో, ఏ సౌండ్‌కి నరుకుతానో నాకే తెలియదు. ఊహకి కూడా అందదు' అని బాలకృష్ణ చెప్పిన డైలాగ్ గూజ్ బంప్స్ తెప్పించింది. ఈ చిత్రంలో సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నారు. డిసెంబర్ 5న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

# శ్రీలంకలో సాంగ్ షూటింగ్

రామ్ చరణ్, జాన్వీకపూర్ జంటగా నటిస్తున్న చిత్రం 'పెద్ది'. రూరల్ యాక్షన్ డ్రామాగా దీన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. తాజాగా కొత్త షెడ్యూల్ కోసం చిత్ర బృందం శ్రీలంకకు బయలుదేరింది. నేటి నుంచి ప్రారంభమయ్యే ఈ షెడ్యూల్‌లో అందమైన ప్రదేశాల్లో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌లపై ఓ పాటను చిత్రీకరించనున్నారు. ఏ.ఆర్.రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. బుచ్చిబాబు సానా అత్యంత ప్రెస్టీజియస్ రూపొందిస్తున్న ఈ చిత్రంలో రామ్ చరణ్‌ను పూర్తిగా కొత్త లుక్‌లో, ఇప్పటివరకూ ఎన్నడూ చూడని గెటప్‌లతో ప్రజెంట్ చేస్తున్నారు. రామ్‌చరణ్ ఈ పాత్ర కోసం కంప్లీట్ మేకోవర్స్ అవుతూ హై ఆక్టేన్ స్టంట్స్ చేయబోతున్నారు.



కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా, జగపతి బాబు, దివ్యేందు శర్మా ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు అని చిత్ర యూనిట్ తెలిపింది. 'రామ్‌చరణ్, జాన్వీకపూర్ పెయిర్ సినిమాకి బిగ్గెస్ట్ అట్రాక్షన్. ఇక రామ్‌చరణ్ లుక్ ఆయన అభిమానులతోపాటు ప్రేక్షకుల్ని సైతం ఆశ్చర్యపరుస్తుంది. ఆస్కార్ విజేత ఏ.ఆర్.రెహ్మాన్ పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తోపాటు అలరించే సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది బిగ్గెస్ట్ హిట్ సినిమాల్లో మా 'పెద్ది' ఉంటుందనే నమ్మకంతో ఉన్నాం' అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రం 2026, మార్చి 27న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి నిర్మాత: వెంకట సతీష్ కిలారు, సహ నిర్మాత- ఇషాన్ సక్సేనా, సంగీతం: ఏఆర్ రెహమాన్, డీఓపీ : ఆర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా, ఎడిటర్: నవీన్ నూలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై.ప్రవీణ్ కుమార్.



# గెలుపుతో ముగించాలి

**- నేడు ఆస్ట్రేలియాతో మూడో వన్డే - ఉదయం 9.00గం.లకు**



వన్డే సిరీస్‌ను చేజార్చుకున్న టీమిండియా.. ఇక మూడో, చివరి వన్డేలో గెలిచి టి20 సిరీస్‌కు సిద్ధం కావాలని చూస్తోంది. ఈ క్రమంలో సిడ్నీ వేదికగా శనివారం జరిగే మూడో వన్డేలో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో చిత్తుగా ఓడిన భారతజట్టు.. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలో ఆసీస్‌కు ముచ్చెమటలు పట్టించింది. కోహ్లి విఫలమైనా.. రోహిత్ శర్మ ఫామ్‌లోకి వచ్చి అర్ధసెంచరీతో రాణించాడు. శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, సుందర్ రాణించినా.. కెఎల్ రాహుల్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌లో నిరాశపరిచారు. ఇక చివరి వన్డే జరిగే సిడ్నీ మైదానం బౌలర్లకు స్వర్గధామం. తొలి 15ఓవర్లు క్రీజ్‌లో నిలదొక్కుకుంటే ఆ తర్వాత పరుగులు రాబట్టడం సులువు. పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో ఆడిన మాథ్యూ కుహ్నేమాన్.. రెండో వన్డేకు దూరమయ్యాడు. జంపా జట్టులోకి రావడంతో అతన్ని తప్పించారు. అయితే సిడ్నీలో జరిగే మూడో వన్డేకు మళ్లీ అతడు తుది జట్టులోకి వచ్చాడు. అదనపు వికెట్ కీపర్‌గా జోష్ ఫిలిప్‌ను ఎంపిక చేశారు. దీంతో అతనికి మూడో వన్డే కోసం పిలుపు ఇచ్చారు.

**ఎడ్వర్డ్స్‌కు పిలుపు**

మూడో వన్డే కోసం ఆస్ట్రేలియా మార్పులు చేసింది. న్యూ సౌత్‌వేల్స్ ఆల్‌రౌండర్ అయిన జాక్ ఎడ్వర్డ్స్.. హేజిల్‌వుడ్ స్థానంలో జట్టులోకి రానున్నాడు. వన్డే బృందం నుంచి మార్నస్ లబుషేన్‌ను కూడా తప్పిస్తు న్నట్లు తాజాగా పేర్కొంది. మరోవైపు టి20 సిరీస్ కోసం గ్లెన్ మ్యాక్స్‌వెల్, బెన్ ద్వార్షియస్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా(సిఎ) పిలుపునిచ్చింది. రెండు టి20లకు మాత్రమే హేజిల్‌వుడ్ ఎంపిక కాగా.. 20ఏళ్ల బౌలర్ బియర్డ్‌మ్యాన్‌ను చివరి మూడు టి20 మ్యాచ్‌లకు ఎంపికయ్యాడు. ఇండియా-ఎతో జరిగిన సిరీస్‌లో ఎడ్వర్డ్స్ రాణించడంతో జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు.

**జట్లు(అంచనా)**

**భారత్:** రోహిత్ శర్మ/యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, సుందర్/కుల్‌దీప్, నితీశ్ కుమార్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, సిరాజ్.

**ఆస్ట్రేలియా:** మార్ష్(కెప్టెన్), హెడ్, షార్ట్, ఫిలిప్పే(వికెట్ కీపర్), రెన్‌షా, కాన్వే, ఓవెన్, స్టార్క్, ఎల్లిస్, కెహ్నేమన్, హేజిల్‌వుడ్/ఎడ్వర్డ్స్.



# టీమిండియాకు నాల్గో స్థానమే

**- నేడు ఆస్ట్రేలియా ఐ దక్షిణాఫ్రికా జట్ల మధ్య కీలక పోరు - గెలిచిన జట్టుతో సెమీస్‌లో తలపడనున్న హర్మన్‌ప్రీత్ సేన**

ఐసిసి మహిళల ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్ ప్రత్యర్ధి ఎవరో నేటితో తేలిపోనుంది. ఇండోర్ వేదికగా దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల మధ్య శనివారం జరిగే మ్యాచ్ విజేతతో టీమిండియా సెమీస్‌లో తలపడనుంది. సెమీస్ బెర్త్‌లు ఇప్పటికే ఖరారైనా.. సెమీస్‌లో తలపడే జట్లపై ఇంకా ఉత్కంఠ వీడలేదు. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టు నాల్గో స్థానంలో ఉన్న జట్టుతో రెండో సెమీస్‌లో తలపడ నుంది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, ఇండియా జట్లు సెమీస్‌కు చేరగా.. న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్ జట్లు టోర్నీ నుంచి నిష్క్రమించాయి. కానీ సెమీస్‌లో భారత్‌తో తలపడే జట్టుపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. గురువారం జరిగిన నిర్ణయాత్మక మ్యాచ్‌లో భారత మహిళలజట్టు న్యూజిలాండ్‌ను 53పరుగుల తేడాతో ఓడించి 6పాయింట్లతో 4వ స్థానంలో నిలిచి సెమీస్ బెర్త్ ఖాయం చేసుకుంది. 26న జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన బంగ్లాదేశ్‌పై గెలిచినా.. ఇదే స్థానంలో నిలవనుంది. మరోవైపు చివరి లీగ్ మ్యాచ్‌లో టాప్-3 జట్లపై ఉత్కంఠ నెలకొంది. 26న జరిగే రెండు మ్యాచ్‌లతో 2025 ఐసిసి మహిళల ప్రపంచకప్ లీగ్ మ్యాచ్‌లు ముగియనున్నాయి. 29న గౌహతి వేదికగా తొలి సెమీస్, 30న నవీ ముంబయిలో రెండో సెమీస్, నవంబర్ 2న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

**టాప్ బెర్త్‌పై దక్షిణాఫ్రికా, ఆసీస్ చూపు..**

వన్డే ప్రపంచకప్‌లో టాప్ బెర్త్‌పై దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా కన్నేసాయి. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా 6మ్యాచ్‌లు ముగిసేసరికి 11పాయింట్ల తో ఇప్పటికి అగ్రస్థానంలో నిలువగా.. దక్షిణాఫ్రికా జట్టు కూడా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 10పాయింట్లతో 2వ స్థానంలో ఉంది. ఈ రెండు జట్ల మధ్య శనివారం కీలక పోరు జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు అగ్రస్థానంలో నిలవనుంది. దక్షిణాఫ్రికా జట్టు ఆస్ట్రేలియాను ఓడిస్తే.. 12పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకుంటుంది. ఆసీస్ 11పాయింట్లతో రెండోస్థానానికే పరిమితమౌతుంది. ఒకవేళ ఈ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయితే ఆస్ట్రేలియా 12పాయింట్లతో అగ్రస్థానంలో నిలవనుంది. టాప్‌లో నిలిచిన జట్టు 4వ స్థానంలో ఉన్న భారత్‌తో రెండో సెమీస్‌లో తలపడాల్సి ఉంటుంది. ఏ జట్టు టాప్ బెర్త్ దక్కించుకుంటుందో.. తొలి సెమీస్‌లో ఏఏ జట్లు తలపడనున్నాయో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల మధ్య నేడు జరిగే మ్యాచ్‌లో తేలిపోనుంది.

**శ్రీలంక, పాకిస్తాన్ మ్యాచ్ వర్షార్పణం**

శ్రీలంక వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లకు వర్షం అడ్డంకిగా నిలుస్తోంది. ఆతిథ్య జట్టుకు స్వదేశంలో గెలిచే అవకాశం ఉన్న మ్యాచ్‌లకు వర్షం అడ్డు తగులుతూనే ఉంది. ప్రేమదాస స్టేడియంలో ఇప్పటికే మూడు మ్యాచ్‌లు రద్దు కాగా.. శ్రీలంక, పాకిస్తాన్ జట్ల మధ్య శుక్రవారం జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు భారీ వర్షం కురవడంతో మ్యాచ్‌ను 37 ఓవర్లకు కుదించారు. టాస్ గెలిచిన శ్రీలంక కెప్టెన్ ఆటపట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ జట్టు 4.2ఓవర్లలో 18పరుగులు చేసిన అనంతరం మళ్లీ భారీ వర్షం కురవడంతో మ్యాచ్ నిలిచింది. ప్రస్తుతం నాలుగు పాయింట్లతో ఉన్న ఆతిథ్య శ్రీలంక జట్టు గెలుపుతో గ్రాండ్‌గా నిష్క్రమించాలని చూసినా.. వర్షం అడ్డంకిగా నిలిచింది.

# పరిశ్రమల ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆనంద్





**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని విధాలుగా ఆయా శాఖల ద్వారాప్రోత్సహించిపరిశ్రమలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో 63వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసే విధంగా పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీఎంఈజీపి పథకం ద్వారా అర్హులైన వారి నుండి నాణ్యతగల పథకాలను ఎంపిక చేయాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో 2020- 23 పాలసీలో నాలుగు యూనిట్లకు గాను విద్యుత్ రాయితీలకు రూ. 4,46, 243ల సబ్సిడీ మంజూరుకు సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. అలాగే సింగల్ విండో పోర్టల్‌లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులకు నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. స్టాండ్ అప్ ఇండియా పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి విరివిగా రుణాలు మంజూరు చేయించాలని బ్యాంక్ అధికారులను జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస యాదవ్, అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఉమా మహేశ్వరమ్మ, ఏ సి టి ఓ కృష్ణారెడ్డి, ఆర్టీవో వీర రాజు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి రాధాకృష్ణ, ఫెప్సి ప్రతినిధి రామాంజనేయులు నాగరాజు నరేష్ రెడ్డి , ఏపీఐఐసీ జెడ్ ఎం, దేవకాంతమ్మ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో సత్వర న్యాయం చేయాలి

- జిల్లా కలెక్టరు శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుల్లో బాదితుల రక్షణ, దోషులకు శిక్షలు, బాధితుల పునరావాసంతో పాటు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు,శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో... సాంఘిక సంక్షేమ శాఖ అధ్వర్యంలో మూడవ త్రైమాసిక జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. మొదట గత సమావేశపు మినిట్స్ పై తీసుకున్న చర్యలను జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమ మరియు సాధికారత అధికారి రెడ్డి బాలాజి సభ్యులకు వివరించారు. పిదప గత సమావేశంలో నమోదైన అన్ని కేసుల పురోగతి బాధితుల కేసులలో ఎఫ్.ఐ.ఆర్. నమోదు, దర్యాప్తు, పురోగతి, చార్జిషీటు ఫైలింగ్, కోర్టుల్లో పెండింగ్ కేసులు, సంబంధిత కేసులలో పురోగతిపై కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... చట్టాలు, పౌరహక్కుల పట్ల సమాజంలో విస్తృత అవగాహన కల్పించేందుకు పర్యవేక్షక కమిటి సభ్యులు అంకిత భావంతో పాటుపడాలన్నారు. భాధిత కుటుంబాల వారందరికి ఇప్పటి వరకు పెండింగ్ ఉన్న అందరికి పరిహారాలు అందించడం జరిగిందని తెలిపారు. పౌర హక్కుల చట్టాన్ని, ఎస్సి, ఎస్టీల పట్ల వివక్ష, హింస,అవమానాలు, ఓదార్పు అమలు లోనికి తేవడం జరిగిందని, చట్ట ఉనికిని కాపాడేందుకు కమిటి సభ్యులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ప్రతినెల 30న తేదిన ప్రతి మండలం లోని ఒక గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని తప్పకుండానిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, చట్టాలపై అవగాహన కల్పిస్తూ కేసుల నమోదును ఇంకా తగ్గించాలని రెవెన్యూ డివిజన్ అధికార్లను ఆదేశించారు,సమావేశంలో ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుల్లో బాధితులకు న్యాయం చేయడానికి వెంటనే ఎస్ఐఆర్ నమోదు చేసి, కేసుల దర్యాప్తు పూర్తి చేసి, నిర్దేశించిన సమయంలోపు చార్జిషీటును దాఖలు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి రెవెన్యూ అధికారులు కుల ధృవీకరణ పత్రాలు కూడా ఆలస్యం లేకండా జారీ చేయాలని సూచించారు. బాధితులకు నష్ట పరిహారం అందించి కేసులు నమోదైన వారికి శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో





కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. జిల్లాలో చాలా చోట్ల ఎస్సి, ఎస్టీల భూములను కొందరు కబ్జా చేస్తున్నారని ఈ విషయమై అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ సమస్య పరిష్కరించ బడలేదని ముఖ్యంగా స్థానిక పంచాయతీ సెక్రటరీ, వీఆర్వోలను బదిలీ చేయాలని కోరారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, హత్యకు గురైన సంబంధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని, అన్యాయంగా ఎస్సీ ,ఎస్టీ భూములు ఆక్రమించుకున్న, అలాగే హక్కులు కలిగిన భూములపై ఇతరులు పట్టాలు పొందడం తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారుల నేతృత్వంలో బాధితులకు న్యాయం కల్పించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు,ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు మార్య భరద్వాజ్, పుట్టపర్తి, ధర్మవరం, పెనుకొండ, కదిరి రెవిన్యూ డివిజనల్ అధికారులు సువర్ణ, మహేష్, ఆనంద్ కుమార్, వివిఎస్ శర్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముద, ఎస్డిపిఓలు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు సి.గంగులయ్య, శ్రీనివాస నాయక్, కె. వీర నారాయణ, ఎం.కిష్ణమూర్తి, దేవరకొండ ఉమా శంకర్, సి. రామాంజినప్ప, కె.ఎన్.నరసయ్య, ఆర్.కిష్టానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలలో జలకళ సంతరించుకున్న జలాశయాలు





**తిరుమల, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** తిరుమలలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఐదు ప్రధాన జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. తిరుమలలో పాపవినాశనం, ఆకాశగంగ, గోగర్భం, కుమారధార, పసుపుధార జలాశయాలు ప్రధాన నీటి వనరులుగా ఉన్నాయి. వరదనీటి ప్రవాహంతో ఐదు జలాశయాల్లోకి నీరు చేరుకుంటోంది. గోగర్భం డ్యామ్ పూర్తిగా నిండిపోవడంతో ఒక గేటును తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుత నీటినిల్వలు తిరుమలకు 215రోజుల తాగునీటి అవసరాలకు సరిపోతాయి.శుక్రవారం ఉదయం 8 గంటల సమయానికి పాపవినాశనం డ్యామ్‌లో 4890.65 లక్షల గ్యాలన్లు, గోగర్భంలో 2804.89 లక్షల గ్యాలన్లు, ఆకాశగంగలో 537.00 లక్షల గ్యాలన్లు, కుమారధారలో 3739.05 లక్షల గ్యాలన్లు, పసుపుధార డ్యామ్‌లో 548.16 లక్షల గ్యాలన్లు నీరు నిల్వ ఉంది.

## 27న కదిరి ఆర్డీవో కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

- హాజరు కానున్న జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రతి సోమవారము నిర్వహించే ప్రజా సమస్యలు పరిస్కారవేదిక (పి జీ ఆర్ ఎస్) కార్యక్రమాన్ని ఈ నెల 27 న కదిరి డివిజన్ రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయములో నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ శుక్రవారం తెలిపారు, ఈ కార్యక్రమములో జిల్లా ఎస్పి ఎస్ సతీష్ కుమార్ కూడా హాజరవుతారని పేర్కొన్నారు. సదరు కార్యక్రమమునకు డివిజన్ నందు సంబందిత మండల అధికారులు, మరియు ఎస్హెచ్వోలు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు, ఈ కార్యక్రమానికి కదిరి డివిజన్ పరిధిలోని ప్రజలు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కి సమర్పించి సమస్యలు పరిష్కరించుకోవచ్చునని, ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ప్రతి సోమవారం జిల్లా కేంద్రం పుట్టపర్తి కలెక్టరేట్ నందు జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని, జిల్లా అధికారులు అందరూ కూడా తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. అదేవిధంగా మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి యధావిధిగా విజ్ఞప్తులు స్వీకరిస్తారని తెలిపారు, అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్‌కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.inలో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు.

## మద్యం వినియోగదారులకు సురక్ష యాప్




**పత్తికొండ, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైన్ షాపులు మరియు బార్ల ద్వారా అమ్ముతున్న మద్యం నాణ్యతను వినియోగదారులు స్వయంగా పరిశీలించి తెలుసుకొని సౌలభ్యం కల్పించాలని ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సురక్ష అనే యాప్ ను తీసుకొచ్చింది. మద్యం వినియోగదారులు ఈ యాప్ ద్వారా మద్యం బాటిల్ను స్కాన్ చేసి తెలుసుకోవచ్చు. ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని లాగిన్ అయ్యే విధానం గురించి తెలిపే సచిత్ర పోస్టర్లను అన్ని షాపుల్లో అందరికీ కనబడేటట్లు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో యాప్ యొక్క క్యూఆర్ కోడ్ మరియు అధికృత మధ్యము నాణ్యతలను వినియోగదారుడు స్వయంగా తెలుసుకునే విధానం గురించి సవివరంగా బొమ్మల రూపంలో ప్రతి ఒక్కరూ తెలుసుకునే విధంగా పోస్టర్లను రూపొందించి పత్తికొండ సర్కిల్ లో ఉన్న15 వైన్ షాపుల ప్రదేశాల్లో ఏర్పాటు చేశారు. ఏపీ సురక్ష ఆప్ కు సంబంధించిన పోస్టర్లను అంటించారు. ఏ వినియోగదారుడైనా పోస్టర్ నందు ముద్రించబడిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ యాప్ ద్వారా మద్యం బాటిల్ మూత పై అంటించబడి ఉన్న హీల్ ను స్కాన్ చేసి తాను కొన్న మద్యం నాణ్యతను స్వయంగా పరిశీలించి తెలుసుకోవచ్చు.మద్యం వినియోగదారుల చేత ఈ యాప్ ను డౌన్లోడ్ చేయించి వారి చేత మద్యం సీసా మూత పై గల క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా ప్రభుత్వ డిపో ద్వారా జారీ చేయబడిన మద్యం అని నిర్ధారించుకునే సౌలభ్యం ఉంటుందని విషయం మరియు ఎక్సైజ్ అధికారులు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఎక్సైజ్ సీఐ, ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## సుబ్రమణ్యస్వామివారి హెూమం ప్రారంభం



**తిరుపతి, సూర్య వాస్తవం, అక్టోబర్ 24:** తిరుపతి లోని కపిలేశ్వరస్వామి వారి ఆలయంలో శుక్రవారం ఉదయం సుబ్రమణ్యస్వామి వారి హెూమం ప్రారంభమైంది. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు ఏకాంతంగా హెూమ మహెూత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ రోజు నుండి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు సుబ్రమణ్యస్వామి వారి హెూమం జరుగనుంది. ఇందులో భాగంగా యాగశాలలో శుక్రవారం ఉదయం పూజ, హెూమం, లఘుపూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం హెూమం, సహస్రనామార్చన, విశేష దీపారాధన నిర్వహించనున్నారు. కాగా ఈ నెల 27వ తేదీ శ్రీ దక్షిణ మూర్తి స్వామి వారి హెూమం జరుగనుంది. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామివారి దివ్యకల్యాణ మహెూత్సవం జరుగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854